జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | గురువారం 12 మార్చి 2026 | సంపుటి : 1 | సంచిక : 69 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

# తెలంగాణలో 16 నుంచి వర్షాలు

**ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం**

**రాష్ట్రంలో ఈనెల 16 నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం**

**ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న తేమ గాలులు, స్థానిక వాతావరణ పరిస్థితులతో వర్షాలు**



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 16 నుంచి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్న తేమ గాలులు, స్థానిక వాతావరణ పరిస్థితుల వల్ల వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని తెలిపింది. ఫిబ్రవరి నెలలో ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలోని పలు చోట్ల వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రతలు పడిపోయాయి. హైదరాబాద్?తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో - మిగతా3లో



## లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్

- స్పీకర్‌పై వీగిపోయిన అవిశ్వాస తీర్మానం
- లోక్‌సభలో స్పీకర్ అవిశ్వాస తీర్మానంపై చర్చ
- పార్లమెంటరీ రాజకీయాల్లో ఇదో దురదృష్టకరమైన ఘటన
- అమిత్ షా కీలక వ్యాఖ్యలు

# వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

**'భూదాన్ భూములు ఎప్పటికైనా పేదలవే'**

**వెలుగుమట్ల బాధితుల్లో 311 మంది మహిళలకు ఇళ్ల స్థలాలు, ఇంటి పట్టాలు ఇచ్చిన మంత్రులు**

**సెంబర్ 9లోపు 311 మందికి ఇళ్లు పూర్తి చేసి గృహప్రవేశం చేయిస్తామని హామీ**



హైదరాబాద్

ఖమ్మం పట్టణంలో వెలుగుమట్ల బాధితులకు భూదాన్ భూముల్లో ఇళు కూల్చినచోటే ఇళ్ల పట్టాలు, ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొన్నారు. 311 మందికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామన్న ప్రభుత్వం హామీ ఇచ్చింది. స్వగ్రామంలో సొంతస్థలం ఉన్న 101 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 726 ఇళ్లు కూల్చినట్లు అధికారులు గుర్తించారు. వెలుగుమట్లలో 1953 నుంచి 31 ఎకరాల భూమి భూదాన్ భూమిగా ఉందని, వెంకట - మిగతా3లో

## 'మేము మాట్లాడడానికి లేచినప్పుడల్లా

స్పీకర్ మమ్మల్ని అడ్డుకున్నారు: రాహుల్ గాంధీ

'ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీ పడలేదు'


రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్ కౌంటర్






## చమురు, ఎల్‌పీజీ సంక్షోభం లేదు

- ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు
- డీఎంకేపై మోదీ ఫైర్
- అవినీతి సొమ్ము అంతా ఒకే కుటుంబానికి చేరుతోందని విమర్శ
- తమిళనాడులో ఎన్‌డీఏతోనే మార్పు సాధ్యమని వ్యాఖ్య




## భారత్‌కు చమురు సప్లైకు ఢోకా లేదు

- కొత్తచోట్ల నుంచి ఎల్ఎన్‌జీ కొనుగోలు: కేంద్రం
- వంటగ్యాస్ సప్లైలపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన
- వైవిధ్యభరిత మార్గాల ద్వారా భారత్‌కు ఇప్పటికీ ముడి చమురు సప్లై సురక్షితంగా జరుగుతోందంటూ వెల్లడి

# ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు లేవు

**ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లు డిస్మిస్**

**దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లు డిస్మిస్ చేసిన స్పీకర్**

**తీర్పు ప్రకటించిన స్పీకర్**




హైదరాబాద్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లకు సంబంధించి శాసన సభాపతి(స్పీకర్) ప్రసాద్ కుమార్ కీలక తీర్పును వెలువరించారు. శాసన సభ్యులు దానం నాగేందర్, కడియం శ్రీహరిపై అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేశారు. ఆ ఇద్దరూ పార్టీ మారినట్లుగా ఆధారాలు లేవని తీర్పులో పేర్కొన్నారు. ఇదే అంశంపై గురువారం దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో విచారణ ఉండటంతో సభాపతి ఇవాళ నిర్ణయాన్ని వెల్లడించారు. దీంతో ఇప్పటివరకు పార్టీ ఫిరాయింపులు, ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. తనపై వచ్చిన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ డిస్మిస్ చేసిన అనంతరం దానం నాగేందర్ స్పందించారు. బీజేపీ, బీఆర్ఎస్, కేటీఆర్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న జరిగిన బీఆర్ఎస్ఎల్పీ భేటీకి తనను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కాలేదని కేసీఆర్‌కు ఇబ్బంది లేదని ఆయన వివరించారు. సీఎం పదవి - మిగతా3లో



# రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణం స్వీకారం చేసిన శివప్రతాప్ శుక్లా

**రాష్ట్ర నూతన గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన శివప్రతాప్ శుక్లాతో ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే ఏకే సింగ్**

**గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన సీఎం, మంత్రులు, ప్రముఖులు**

హైదరాబాద్

రాష్ట్ర గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. ఉదయం 11.30 నిమిషాలకు లోక్‌భవన్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎకే సింగ్ కొత్త గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ప్రమాణం చేయించారు. రాష్ట్ర గవర్నర్?గా శివప్రతాప్? శుక్లా తెలుగులో ప్రమాణం చేయడం విశేషం. గవర్నర్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, - మిగతా3లో

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది

- కేరళలో పర్యటిస్తోన్న ప్రధాని మోదీ
- పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోందంటూ వ్యాఖ్య
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన



## ఇప్పటి డిబేట్‌ను 1954 నాటి చర్చతో పోలుస్తారా?

- అప్పట్లో విపక్షాల తరఫున నెహ్రూయే టైం అడిగారు
- కేంద్ర మంత్రి రిజిజు వ్యాఖ్యలకు కాంగ్రెస్ కౌంటర్
- 1954లో విపక్షాల కోసం ప్రధాని నెహ్రూయే టైం అడిగారు
- స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెడితే డిప్యూటీ స్పీకరే సభను నడపాలి



# భారత్‌కు చమురు సప్లైకు ఢోకా లేదు

పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు ముడి చమురు, వంటగ్యాస్ సప్లైలపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. వైవిధ్యభరిత మార్గాల ద్వారా భారత్‌కు ఇప్పటికీ ముడి చమురు సప్లై సురక్షితంగా జరుగుతోందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. భారత్ రోజూ 55 లక్షల బ్యారెళ్ల ముడి చమురును వినియోగిస్తుందని, వైవిధ్యభరిత మార్గాల ద్వారా ఇప్పుడు మన దేశానికి చేరుతున్న ముడి చమురు మోతాదు హర్మూజ్ జలసంధి మీదుగా వచ్చే దాని కంటే ఎక్కువగానే ఉందని తెలిపారు. భారత గ్యాస్ కంపెనీలు కొత్త చోట్ల నుంచి ఎల్ఎన్‌జీ కార్గోలను కొనుగోలు చేశాయన్నారు. బుధవారం దిల్లీలో భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ, విదేశాంగ శాఖ నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈవివరాలను ఆమె చెప్పారు. మిడిల్ ఈస్ట్ సైనిక ఘర్షణల్లో ఇద్దరు భారతీయులు చనిపోయారని, ఒకరి ఆచూకీ గల్లంతైందని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ప్రవాస భారతీయుల భద్రతకే తాము అధిక ప్రాధాన్యత ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.



### పెరిగిన గ్యాస్ ధరల్లో చాలా భాగాన్ని కేంద్రమే భరిస్తోంది

"పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల గల్ఫ్ దేశాల నుంచి భారత్‌కు ఎల్‌పీజీ సప్లైలపై ప్రభావం పడింది. దీంతో వంటగ్యాస్ ధరలు గణనీయంగా పెరిగాయి. ఈ పెరుగుదలలో చాలా భాగాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. వినియోగదారుల పరిరక్షణ కోసం ఈ చర్యలు చేపడుతోంది. ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచమని రిఫైనరీలను ఆదేశించాం. ప్రస్తుతానికి ఎల్‌పీజీ నిల్వలను ఇళ్లు, వ్యాపార సంస్థలకు పంపిణీ చేసేందుకే వినియోగిస్తున్నాం. ఇక నాన్ – డొమెస్టిక్ విభాగంలోని ఎల్‌పీజీ సప్లై విషయంలో ఆస్పత్రులు, విద్యా సంస్థలు వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తున్నాం. తాత్కాలికంగా వంటగ్యాస్ సప్లైలో అవాంతరాలను నివారించేందుకు, ఎల్‌పీజీ గ్యాస్ బుకింగ్ కనీస వ్యవధిని 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచాం. ప్రస్తుత పరిస్థితుల్లో వెంటవెంటనే గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునేందుకు త్వరపడొద్దని ప్రజలను కోరుతున్నాం. మన దేశానికి అవసరమైన ఎల్‌పీజీలో 60 శాతాన్ని విదేశాల నుంచే కొనుగోలు చేస్తుంటాం. ఇందులో 90 శాతం హర్మూజ్ జలసంధి మీదుగానే భారత్‌కు చేరుతుంది" అని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు.

### రిఫైనరీలు ఫుల్ కెపాసిటీతోనే పనిచేస్తున్నాయి!

"ప్రస్తుతం రెండు ఎల్ఎన్‌జీ గ్యాస్ కార్గోలు భారత్‌కు వస్తున్నాయి. అవి మార్గం మధ్యలో ఉన్నాయి. సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) కేటాయింపు విషయంలో టీ తయారీ రంగం, గ్యాస్ గ్రిడ్ కార్యకలాపాలు, వీటి అనుబంధ రంగాలు, ఎరువుల తయారీ యూనిట్లకు పెద్దపీట వేస్తాం. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ దీనిపై రాష్ట్ర ప్రభుత్వాలు, పరిశ్రమ విభాగాలతో సమన్వయం చేసుకుంటోంది. ఎల్‌పీజీ సప్లై పారదర్శకంగా, న్యాయంగా జరిగేలా పర్యవేక్షిస్తోంది. ఇక దాదాపు 40 దేశాల నుంచి ముడి చమురును భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పుడు కూడా భారత్‌లోని అన్ని ఆయిల్ రిఫైనరీలు ఫుల్ కెపాసిటీతోనే పనిచేస్తున్నాయి. కొన్ని రిఫైనరీలైతే కెపాసిటీని మించిన రేంజ్‌లో వర్క్ చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల సప్లైకు అంతరాయం కలగకుండా చూసేందుకు అవి శ్రమిస్తున్నాయి" అని సుజాత శర్మ చెప్పారు.

### దిల్లీలో ప్రత్యేక కంట్రోల్ రూం : విదేశాంగ శాఖ

"పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు మేం అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. గల్ఫ్ దేశాల్లో దాదాపు కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారు. గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో ఉన్న నౌకలు, ఆయిల్ ట్యాంకర్లపై జరిగిన దాడుల్లో ఇద్దరు భారతీయులు చనిపోయారు. ఇంకొకరి ఆచూకీ గల్లంతైంది. సైనిక ఘర్షణల్లో పలువురు భారతీయులకు గాయాలయ్యాయి. ఇజ్రాయెల్‌లో ఒకరు, దుబాయ్‌లో మరొకరు గాయపడ్డారు. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు మా సంతాపం. గాయపడిన భారతీయులకు తగిన చికిత్స అందించే ఏర్పాట్లను భారత రాయబార కార్యాలయాలు చేశాయి. మిడిల్ ఈస్ట్‌లోని భారత దౌత్య కార్యాలయాలు అక్కడి భారతీయులతో టచ్‌లోనే ఉన్నాయి. వారితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటున్నాయి. దిల్లీలోనూ ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేశాం. ఇది 24 గంటలూ పనిచేస్తుంది. మంగళవారం రోజు మాకు 75 ఫోన్ కాల్స్, 11 ఈమెయిల్స్ వచ్చాయి. భారతీయులకు అవసరమైన సహకారాన్ని అందిస్తున్నాం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

### మిడిల్ ఈస్ట్ దేశాల ప్రభుత్వాధినేతలతో టచ్‌లో మోదీ

"యూఏఈ, ఖతర్, సౌదీ అరేబియా, ఒమన్, బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఇజ్రాయెల్ దేశాల ప్రభుత్వాధినేతలతో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ టచ్‌లోనే ఉన్నారు. ఆయా దేశాల్లోని విదేశాంగ మంత్రులతో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సమన్వయం చేసుకుంటున్నారు. ఇరాన్‌తోనూ భారత్ టచ్‌లోనే ఉంది. ఇప్పటికే చాలా మిడిల్ ఈస్ట్ దేశాల ప్రభుత్వాధినేతలతో ప్రధాని మోదీ మాట్లాడారు. అక్కడి పరిస్థితులపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. భారతీయుల భద్రతపై ఆరా తీస్తున్నారు" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు.

# 'మేము మాట్లాడడానికి లేచినప్పుడల్లా

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై వాడివేడి చర్చ జరుగుతోంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ స్పీకర్ పాత్రపై, ప్రధాని మోదీపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికా మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని మోదీ రాజీ పడ్డారని పేర్కొన్నారు. భారత సైన్యం మాజీ అధిపతి జనరల్ మనోజ్ ముకంద్ నరవణె రచించిన 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ" పుస్తకంపై కూడా చర్చ జరగకుండా చేశారని పేర్కొన్నారు. లద్దాఖ్ సంక్షోభ సమయంలో ప్రభుత్వ ప్రతిస్పందన గురించి నరవణె రాసిన విషయాలు చెప్పనివ్వకుండా చేశారని, అందుకే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెట్టాల్సి వచ్చిందని అన్నారు. కాగా, జాతీయ భద్రత లాంటి అంశాలపై మాట్లాడేటప్పుడు ప్రతిపక్షనేత ఆచితూచి మాట్లాడాలని, పార్లమెంటరీ నిబంధనలను ఉటంకిస్తూ బీజేపీ నేత రవిశంకర్ చేసిన వ్యాఖ్యలపై కూడా రాహుల్ ఘాటుగా స్పందించారు. చర్చా సమయంలో తన పేరును పదేపదే ప్రస్తావిస్తూ, తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.




"ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రజాస్వామ్య ప్రక్రియ, స్పీకర్ పాత్ర గురించి. కానీ చాలా సార్లు నా పేరు ప్రస్తావనకు వచ్చింది. నా గురించి అడ్డగోలుగా మాట్లాడారు. వాస్తవానికి ఈ సభ భారత ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే ప్రాతినిధ్యం వహించదు. పార్లమెంట్ అనేది దేశం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. కానీ మేము మాట్లాడడానికి ప్రయత్నించిన ప్రతీసారి మమ్మల్ని అడ్డుకున్నారు. ముఖ్యంగా యూఎస్‌తో ట్రేడ్ డీల్ విషయంలో ప్రధాని మోదీ రాజీపడ్డారని చెప్పినప్పుడు నన్ను మాట్లాడనీయకుండా చేశారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా, ఒక? చర్చా సమయంలో ప్రతిపక్ష నేతను మాట్లాడనీయలేదు." 'నేను ఎం.ఎం.నరవాణె రాసిన పుస్తకం గురించిన అంశాన్ని లేవనెత్తాను. ఎప్?స్టీన్ ఫైల్స్ గురించి మాట్లాడాను. అదానీ అంశాన్నీ తెరపైకి తెచ్చాను. కానీ నా గొంతు నొక్కేశారు. ఈ అంశాలు భారత ప్రజలు కచ్చితంగా తెలుసుకోవాల్సిన ముఖ్యమైన అంశాలు. మన ప్రధాని మోదీ రాజీపడ్డారు. దాని ఫలితం అందరికీ తెలుసు' అని రాహుల్ గాంధీ అన్నారు.

### ఖండించిన రవిశంకర్ ప్రసాద్

అంతకు ముందు ఓం బిర్లాపై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ మాట్లాడారు. 'స్పీకర్?ను తొలగించే తీర్మానాన్ని ఒక నాయకుడి (రాహుల్ గాంధీ) అహాన్ని సంతృప్తి పరచడానికి ఆయుధంగా వాడుకోకూడదు' అని అన్నారు. కేవలం ఒక నాయకుడి అహంకారం వల్ల ఈ తీర్మానంపై సభ చర్చించాల్సి రావడం బాధాకరమని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ ప్రాక్టీసులు, ప్రొసీజర్లను ఉటంకిస్తూ, ప్రతిపక్ష నేత జాతీయ భద్రత అంశాలపై ఆచితూచి మాట్లాడాలని, పక్షపాత రాజకీయాలకు దూరంగా ఉండాలని సూచించారు. అంతేకాదు మోదీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై రవిశంకర్ ప్రసాద్? అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఎప్పుడూ రాజీపడలేదని పేర్కొన్నారు. "ఇప్పుడు స్పీకర్పై అవిశ్వాస తీర్మానం ప్రస్తావన వచ్చింది. అయితే పాయింట్ ఆఫ్ ఆర్డర్? లేవనెత్తినప్పుడు చర్చకు ఆస్కారం లేదు. ప్రతిపక్ష నేతలు స్పీకర్?ను చాలా సార్లు అవమానించారు. ప్రచురించని పుస్తకం గురించి సభలో మాట్లాడడంతోనే వివాదం మొదలైంది. వాస్తవానికి స్పీకర్?పై అవిశ్వాసం ఎప్పుడు పెట్టాలో గతంలో మాజీ ప్రధాని నెహ్రూ స్వయంగా చెప్పారు. తీవ్ర ఆరోపణలు, రుజువులు ఉంటేనే స్పీకర్?పై అవిశ్వాసం పెట్టాలని ఆయన సూచించారు. ప్రతిపక్ష నేత (రాహుల్ గాంధీ) కూడా సభలో భాగమే. ఆయనకు చక్కటి వ్యక్తిత్వం ఉండడం చాలా అవసరం" అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. కాగా, రవిశంకర్ చేసిన ఈ వ్యాఖ్యలపై విపక్షాలు నిరసన చేపట్టాయి. దీనితో సభా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దిలీప్ సైకియా, రాహుల్? గాంధీని మళ్లీ మాట్లాడడానికి అనుమతి ఇచ్చారు.

# పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది

కేరళ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ కాంగ్రెస్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ రాజకీయం చస్తోందని మండిపడ్డారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి గురించి వారికి తెలియడం లేదన్నారు. ఒకవైపు, బీజేపీ–ఎన్‌డీఏ దేశాన్ని 'ఆత్మనిర్భర్'గా మార్చడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తుంటే, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు ఆత్మనిర్భర భారత్ అభియాన్‌ను అపహాస్యం చేయడంలో బిజీగా ఉన్నాయన్నారు. వారు దేశాన్ని విదేశాలపై ఎక్కువగా ఆధారపడేలా చేశారని కాంగ్రెస్?ను ఉద్దేశించి మాట్లాడారు. ఇప్పుడు కాంగ్రెస్, విపక్షాలు కలిసి అసత్యాలను ప్రచారం చేయడంలో నిమగ్నమై ఉన్నారన్నారు. యుద్ధ సమయంలో కూడా, కాంగ్రెస్, వామపక్షాలు భయాందోళనలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని మోదీ ధ్వజమెత్తారు. మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై ప్రధాని మోదీ మాట్లాడారు. "గల్ఫ్‌లోని మిత్రదేశాల ప్రభుత్వా లు మన పౌరులను జాగ్రత్తగా చూసుకుంటున్నాయని నేను సంతృప్తి చెందుతున్నాను. ఆ దేశాల్లోని మన రాయబార కార్యాలయాలు వారికి 24/7 సహాయ సహకారాలు అందిసు న్నాయి. ఎవరికైనా ఆహారం, వైద్యం,నివాస సహాయాలు అందిస్తున్నాం. వాటితోపాటు చట్టపరమైన సాయం కూడా అందిస్తున్నాం. కానీ ఇంతపెద్ద ప్రపంచ సంక్షోభంలో కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను చేయడం తీవ్ర దురదృష్టం." మరోవైపు, కేరళలో త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గురించి మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్‌లపై విరుచుకుప డ్డారు. "కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ ఉంది, అది ముస్లిం లీగ్–మావో యిస్ట్ కాంగ్రెస్ (ఎంఎంసీ)గా మారింది. రాబోయే ఎన్నికలలో గెలవడానికి, కాంగ్రెస్ జమాత్, ఇతర సంస్థలపై ఆధారపడు తోంది. తమ తీవ్రవాద ఎజెండాతో కేరళ శాంతిని దెబ్బతీయా లని ప్రయత్నించే పార్టీలకు, ఎంఎంసీ కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది" అని మోదీ ఆరోపించారు. అదేవిధంగా శబరిమల బంగారు తాపడాల చోరీ గురించి మోదీ ప్రస్తావించారు. ఎల్‌డీఎఫ్ సభ్యులు బంగారాన్ని దోచుకున్నారని, దాన్ని యూడీఎఫ్ సభ్యులు విక్రయించారని మోదీ ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం యూడీఎఫ్, ఎల్డీఎఫ్ ప్రభుత్వాలను ఎన్నుకునే విధానాన్ని విరమించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ, ఎన్?డీఏకు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



### కొచ్చి రిఫైనరీలో పాలీప్రొపిలిన్ యూనిట్ ప్రారంభించిన మోదీ

ఈ సందర్భంగా కేరళలో పర్యటించిన మోదీ రూ.10 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కొచ్చి రిఫైనరీలో 5 వేల 500 కోట్ల రూపాయలతో నిర్మించనున్న పాలీప్రొఫైలిన్ యూనిట్‌కు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. దీంతో మరో 5 వేల కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశాన్ని ఆత్మనిర్భర్ భారత్‌గా తీర్చిదిద్దడంలో పెట్రోలియం రంగం విస్తరణ అత్యంత కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మేక్ ఇన్ ఇండియా లక్ష్యాన్ని సాధించడంలో కూడా ఈ రంగం ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. కొచ్చి రిఫైనరీలో ప్రారంభించిన పాలీప్రొపిలిన్ యూనిట్ ప్రతి సంవత్సరం సుమారు నాలుగు లక్షల టన్నుల పాలీప్రొపిలిన్ ఉత్పత్తి చేయగలదని ప్రధాని తెలిపారు. ఈ ఉత్పత్తి ద్వారా ప్యాకేజింగ్, టెక్స్?టైల్, ఆటోమొబైల్, మెడికల్ పరికరాలు వంటి అనేక పరిశ్రమలకు ముడి పదార్థం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దీంతో దేశీయ తయారీ రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, సాంకేతికతకు కేరళను కేంద్ర బిందువుగా మార్చడానికి బీజేపీ కృషి చేస్తుందని మోదీ అన్నారు.

### కేరళ పేరు మార్పు- మలయాళ సోదరులకు అద్భుత క్షణం: మోదీ

మరోవైపు, కేరళ రాష్ట్రం పేరును కేరళంగా మార్చడం మలయాళీ సోదరులకు సంతోషకరమైన క్షణమని ప్రధాని మోదీ అన్నారు. మలయాళీల చిరకాల కోరికను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కేరళ ప్రత్యేకతను, సంస్కృతిని ఉన్నతీకరిస్తుందని ఆయన అన్నారు. కేరళలోని కొచ్చిలో జరిగిన అఖిల కేరళ ధీవర సభ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొన్న మోదీ ఈ మేరకు ప్రసంగించారు.

## చమురు, ఎల్‌పీజీ సంక్షోభం లేదు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాబోయే రోజుల్లో పెట్రోల్, ఎల్‌పీజీ కొరత ఏర్పడవచ్చునన్న వార్తలను ప్రధాని మోదీ ఖండించారు. ప్రజలు ఎవరూ భయాందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. తమిళనాడు పర్యటనలో ఉన్న మోదీ అధికార డీఎంకేపై విమర్శలు గుప్పించారు. తమిళ ప్రజలు, ప్రతి కుటుంబం కోసం పనిచేసే ప్రభుత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, కేవలం ఒకే కుటుంబం కోసం పనిచేసే ప్రభుత్వం కాదని మోదీ అన్నారు. రాష్ట్రంలో మార్పు తీసుకురావడం కేవలం ఎన్‌డీఏ వల్లనే సాధ్యమని ప్రజలు తెలుసుకున్నారని వ్యాఖ్యానించారు. 2021లో తమిళనాడు ప్రజలు డీఎంకేను అధికారంలోకి తీసుకొచ్చారని, కానీ వారు దానిని బాధ్యతగా తీసుకోవడానికి బదులుగా, ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అన్ని నదులు సముద్రంలోకి వెళ్లినట్లే, తమిళనాడులోని అవినీతి డబ్బు అంతా ఒకే కుటుంబానికి వెళుతోందని డీఎంకేను లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా తిరుచిరాపల్లిలో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు. అనంతరం బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. నూతన ప్రాజెక్టులు తమిళనాడు యువతకు ఇంధన లభ్యత, కనెక్టివిటీని పెంచుతాయని, అలాగే, వేలాది మందికి ఉపాధిని కల్పిస్తాయని మోదీ పేర్కొన్నారు.

## లోక్‌సభలో విపక్షాలపై అమిత్ షా ఫైర్




లోక్‌సభలో స్పీకర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మూజువాణి ఓటుతో వీగిపోయింది. అయితే ఈ ఓటింగ్?కు ముందు అధికార, ప్రతిపక్షాలు ఒకరి మీద ఒకరు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యంగా కేంద్ర హోం మంత్రి అమిత్? షా రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో రాహుల్ గాంధీ మోదీని కౌగిలించుకుని, తరువాత కన్ను గీటడం లాంటి చర్యలను గుర్తుచేశారు. దీనితో విపక్షాలు అమిత్? షాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నినాదాల మధ్యే, సభాపతి స్థానంలో ఉన్న జగదాంబికా పాల్? ఓటింగ్ నిర్వహించారు. దీనితో విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అనంతరం లోక్?సభను జగదాంబికా పాల్? రేపటికి వాయిదా వేశారు.

### నిప్పులు చెరిగిన అమిత్ షా

అంతకు ముందు అవిశ్వాస తీర్మానంపై మాట్లాడుతూ అమిత్? షా విపక్షాలపై మండిపడ్డారు. లోక్?సభ స్పీకర్? అధికార, విపక్షాలకు సమానంగా ప్రాతినిధ్యం వహించే ఒక నిష్పాక్షిక సంరక్షకుడని అన్నారు. ఓం బిర్లాపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఖండించిన ఆయన, సభ అనేది పార్లమెంటరీ నిబంధనల ప్రకారమే నడుస్తుందని, ఆయా రాజకీయపార్టీల రూల్స్? ప్రకారం నడవదని స్పష్టం చేశారు. ఓం బిర్లాను స్పీకర్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్?సభలో మాట్లాడుతూ అమిత్? షా ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ఇది సాధారణ విషయం కాదు. దాదాపు 4 దశాబ్దాల తరువాత, లోక్?సభ స్పీకర్?పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది. కొన్ని ప్రతిపక్ష పార్టీలు స్పీకర్ చిత్తశుద్ధిని ప్రశ్నించడం పార్లమెంటరీ రాజకీయాల్లో ఒక దురదృష్టకరమైన విషయం. సభా కార్యకలాపాలు పరస్పర విశ్వాసం ఆధారంగా సాగుతాయి. రాజ్యాంగం స్పీకర్?కు ఒక మధ్యవర్తి (మీడియేటర్?) పాత్రను ఇచ్చింది. కానీ మీరు ఆ స్పీకర్?పైనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత 75 ఏళ్లలో మన ఉభయ సభలు ప్రజాస్వామ్య పునాదులను చాలా బలోపేతం చేశాయి. కానీ విపక్షాలు ఆ పునాదుల ప్రతిష్ఠనే ప్రశ్నిస్తున్నాయి. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీజేపీ–ఎన్?డీఏ ఎన్నడూ లోక్?సభ స్పీకర్?పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదు. మేము ఒక నిర్మాణాత్మక ప్రతిపక్షంగా పనిచేశాం. స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని కాపాడాం." 'స్పీకర్ చిత్తశుద్ధిని విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తడం దేశ ప్రజాస్వామ్య ప్రక్రియనే ప్రశ్నించడంతో సమానం. మనం మన హక్కుల గురించి మాట్లాడవచ్చు. కానీ ఎవరూ సభ నియమాలను ఉల్లంఘించలేరు. స్పీకర్ నిర్ణయాలతో మనం ఏకీభవించలేకపోవచ్చు. కానీ మనం ఆయన మాటలకు కట్టుబడి ఉండాలే తప్ప సందేహించకూడదు. భారత పార్లమెంటరీ చరిత్రలో లోక్?సభ స్పీకర్?పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడం ఇది నాలుగోసారి. గతంలో బీజేపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్పీకర్?పై ఎప్పుడూ అవిశ్వాస తీర్మానం పెట్టలేదు' అని అమిత్? షా అన్నారు.

### పరస్పర విశ్వాసం ఉండాలి!

'సభ పరస్పర విశ్వాసంతో నడుస్తుంది. అధికార పక్షానికి, ప్రతిపక్షానికి స్పీకరే సంరక్షకుడు. అందుకే నిబంధనలు రూపొందించబడ్డాయి. ఈ సభ ఒక సంతో (మార్కెట్ ప్లేస్?) లేదా పండుగో కాదు. ఇక్కడ నిబంధనల ప్రకారమే ముందుకు సాగాలి. సభా నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడే హక్కు ఎవరికీ లేదు' అని అమిత్? షా పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలనే ఉద్దేశంతో ప్రజాస్వామ్య గౌరవానికి చిహ్నమైన స్పీకర్?పై ప్రశ్నలు లేవనెత్తడం అత్యంత విచారకరమని, అది పూర్తిగా ఖండించదగినదని అమిత్ షా అన్నారు. పార్లమెంటరీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న పదాలను (అన్?పార్లమెంటరీ వర్డ్స్?) తొలగించే అధికారం స్పీకర్?కు ఉంటుందని, అలాంటి భాషను రికార్డుల నుంచి తప్పక తొలగించాలని అభిప్రాయపడ్డారు. చివరిగా "మీరు మీ హక్కులను కాపాడుకోవచ్చు. కానీ ప్రివిలేజ్ (ప్రత్యేక అధికారం) అనే భ్రమలో జీవించేవారిని వారి పార్టీగానీ, ప్రజలుగానీ రక్షించలేరు. అందుకే వారు క్రమంగా ప్రజల మద్దతును కోల్పోతున్నారు" అంటూ విపక్షాలపై ఆయన విమర్శలు గుప్పించారు.

## ఇప్పటి డిబేట్‌ను 1954 నాటి చర్చతో పోలుస్తారా?

కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుపై కాంగ్రెస్ పార్టీ ఫైర్ అయింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలంటూ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చకు కేటాయించిన 10 గంటల సమయాన్ని, 1954లో ఇలాంటి తీర్మానంపై చర్చకు ఇచ్చిన రెండున్నర గంటల టైంతో రిజిజు పోల్చడాన్ని హస్తం పార్టీ తప్పుపట్టింది. అప్పట్లో తీర్మానంపై చర్చ కోసం విపక్షాలకు సరిపడా సమయాన్ని కేటాయించాలని స్వయంగా నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూయే డిప్యూటీ స్పీకర్‌ను కోరారని తెలిపింది. దీంతోపాటు 1954 డిసెంబరు 18న జరిగిన మొత్తం చర్చలో నెహ్రూ కూర్చున్నారని పేర్కొంది. బుధవారం ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఒక ట్వీట్ చేశారు. 1954లో నాటి లోక్‌సభ స్పీకర్ జీవీ మవలంకర్‌పై విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చ వివరాల ట్రాన్ స్క్రిప్ట్‌తో కూడిన స్క్రీన్ షాట్‌ను ఆయన షేర్ చేశారు.

### 1954లో డిప్యూటీ స్పీకర్‌తో నెహ్రూ ఏమన్నారు?

"సాధారణంగానైతే మీరు(లోక్‌సభ డిప్యూటీ స్పీకర్) ఒక నిర్దిష్ట నిష్పత్తి ప్రకారం విపక్షాలకు చర్చించే సమయాన్ని కేటాయిస్తుంటారు. కానీ ఈ ప్రత్యేక సందర్భంలో నేను సూచించేది ఏమిటంటే, ప్రభుత్వ ఎంపీల కంటే విపక్ష ఎంపీలకే ఎక్కువ సమయాన్ని కేటాయించాలి. మేం ఎక్కువ సమయాన్ని తీసుకోవాలని భావించడం లేదు. మా ఎంపీలు మాట్లాడటానికి ఎక్కువ టైంను తీసుకోరు. సహజంగానైతే అధికార పక్షం ఎంపీలే సభలో ఎక్కువ సమయాన్ని పొందుతుంటారు. కానీ ఈసారి విపక్షానికి ఎక్కువ సమయాన్ని కేటాయించమని నేను కోరుతున్నాను" అని 1954 డిసెంబరు 18న నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ లోక్‌సభ డిప్యూటీ స్పీకర్‌కు సూచించినట్లుగా జైరాం రమేశ్ షేర్ చేసిన ట్రాన్ స్క్రిప్ట్‌లో ఉంది. "1954 డిసెంబరు 1న నాటి లోక్‌సభ స్పీకర్ జీవీ మవలంకర్‌పై విపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టే సమయానికి, సభలోని మొత్తం 489 మంది ఎంపీల్లో 364 మంది కాంగ్రెస్ వాళ్లే.

# వెలుగుమట్ల బాధితులకు ఇళ్ల పట్టాల పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

రాజారాం అనే రైతు భూదాన్ ట్రస్టుకు 31.1 ఎకరాలు రాసిచ్చినట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్? దురిశెట్టి పేర్కొన్నారు. పక్కన ఉన్న మిగతా భూమి అంతా పట్టా భూములుగా ఉందని స్పష్టం చేశారు. కొందరు రాజకీయం చేశారు : ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించే ప్రభుత్వమన్నారు. నిజమైన పేదలు అయ్యుంటే ఇల్లు లేని వారు ఉండొద్దనేది తమ ఆశయమన్నారు. తొలి ఏడాదే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామన్న ఆయన ఇల్లు మంజూరు చేయటమే కాదు, నిర్మాణాన్ని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు బిల్లులు కూడా చెల్లిస్తున్నట్లు తెలిపారు. పేదల నిస్సహాయతను అడ్డుగా పెట్టుకుని కొందరు రాజకీయం చేశారని విమర్శించారు. పేదలకు నిజంగా మేలు చేయాలనే ఆలోచన లేకపోయినా రాజకీయం చేశారని మండిపడ్డారు. అమాయకులను మోసం చేసి కొందరు రూ.లక్షల్లో వసూలు చేశారన్న భట్టి వెలుగుమట్ల పేదలకు కనీస వసతులు కల్పించాలని తాము కూడా అడిగామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ వెలుగుమట్ల పేదలకు నీరు, విద్యుత్ ఎందుకు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. పేదలను కొందరు మోసం చేశారని కోర్టు చెప్పిందన్న ఆయన తాము మానవీయ కోణంలో ఆలోచించి వెలుగుమట్ల పేదలకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. నిజమైన పేదలకు ఇంటిస్థలంతో పాటు, ఇంటినిర్మాణం చేసి ఇస్తామన్నారు. 412 మందిని అధికారికంగా గుర్తించి చట్టపరంగా పట్టాలు అందిజేశామన్నారు. 101 మందికి ఇందిరమ్మ ఇల్లు : ఇన్నాళ్లు వెలుగుమట్ల పేదలను ఎందరో వచ్చి బెదిరించారని, ఇకపై ఎవరూ బెదిరించలేరని, డబ్బు కూడా వసూలు చేయలేరని భట్టి విక్రమార్క తెలిపారు. పట్టాలు పొందినవారి ఇకపై నిర్భయంగా జీవించవచ్చన్నారు. పట్టాలు పొందిన వారు రేపటి నుంచే తమ ఇళ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. కొందరు వారి స్వగ్రామంలో ఇంటి స్థలం ఉంది ఇందిరమ్మ ఇళ్లు కావాలని కోరారన్న ఆయన అలా అడిగిన 101 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదల వద్ద డబ్బులు వసూలు చేసిన వారి వివరాలు పోలీసులకు చెప్పాలని, దళారుల నుంచి డబ్బు రికవరీ చేసి మళ్లీ పేదలకు ఇప్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. వెలుగుమట్లలో అత్యున్నత ప్రమాణాలతో స్కూల్ నిర్మించి ఇస్తామని, మిగిలిన భూమిని కూడా కేవలం పేదల కోసమే వినియోగిస్తామన్నారు. లీగల్‌గా లేఔట్ చేసి ఇళ్ల స్థలం ఇచ్చామని, మౌలిక సదుపాయాలను కూడా త్వరలోనే కల్పిస్తామన్నారు.

బాధితులకు న్యాయం చేస్తున్నాం

ఏ జిల్లా వారికైనా ఇంటి స్థలం లేకుంటే ఇంటి పట్టాలు ఇస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. వెలుగుమట్లలో 412 మంది బాధితులకు న్యాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి భూదాన్ భూముల్లో 311 మందికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. మరో 101 మంది తమకు సొంత స్థలం ఉందని చెప్పారని అక్కడ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. వెలుగుమట్ల పేదలను కొన్ని ముఠాలు మోసం చేశాయని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. భూదాన్ ట్రస్టు సభ్యులుగా పేరు చెప్పుకొని మోసం చేసినట్లు తెలిపారు. ఇన్నాళ్లు ఈ కేసు కోర్టులో ఉన్నందువల్లే వెలుగుమట్లలో సరైన సదుపాయాలు కల్పించలేకపోయాం అని వెల్లడించారు.

వెలుగుమట్ల భూముల విషయంలో మొత్తం గందరగోళం నెలకొందని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. పేదలను భూమాఫియా మోసం చేసి గందరగోళానికి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదల వద్ద భూమాఫియా రూ.3 లక్షల వరకు వసూలు చేసిందన్నారు. పేదలను మోసం చేసిన భూమాఫియాపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఇంటి పట్టాలతో పాటు పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు.

# ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఆధారాలు లేవు

-మొదటిపేజీ తరువాయి

పోయిందని కేటీఆర్?కు చాలా ఇబ్బంది ఉందన్నారు. తనపై బీజేపీ ఎందుకు ఫిర్యాదు చేసిందని దానం నాగేందర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్?, బీజేపీ ఒక్కటే అని ఆయన ఎద్దేవా చేశారు. ఎంపీగా ఓడిపోవడానికి కారణం బీజేపీ, బీఆర్ఎ?స్? అపవిత్ర కలయిక అని అన్నారు. తాను ఎంపీగా గెలిచి ఉంటే ఈ పంచాయతీ ఉండేది కాదన్నారు. తాను ఎక్కడా సభ్యత్వం తీసుకోలేదన్న ఆయన శాసనసభలోనూ ఎక్కడా విప్? జారీ కాలేదన్నారు. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడ పని చేయలేదని వివరించారు.




"నాకు వ్యతిరేకంగా తీర్పు వచ్చినా ఉపఎన్నికలకు వెళ్లి గెలిచే వాడిని. వ్యక్తిగత స్వార్థ ప్రయోజనం కోసం సీఎంపై బురద జల్లుతున్నారు. ముఖ్యమంత్రి పదవి తమ ఆస్తి అని కొందరు భావిస్తున్నారు. రేవంత్‌రెడ్డి సీఎం కావడం ఏంటని కొందరు బాధపడుతున్నారు. ఆయన ఆశించినట్టే గ్రేటర్ ఎన్నికల ఫలితాలు ఉంటాయి."– దానం నాగేందర్, ఎమ్మెల్యే

స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నా : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన అనర్హత పిటిషన్ చట్టబద్ధం కాదని భావిస్తున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. పార్టీ ఫిరాయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలపై కేసీఆర్ ఎందుకు పిటిషన్ వేయలేదని ప్రశ్నించారు. గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల నేతలు ఎంత మందిని చేర్చుకున్నారో చెప్పాలన్నారు. గతంలో చేసింది తప్పని భావించి, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ క్షమాపణలు చెబితే పదవికీ రాజీనామా చేసి ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్? ఎమ్మెల్యేలు తనకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్? చట్టబద్ధం కాదని ఆయన వివరించారు. ఆ పార్టీ తనకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని అన్నారు. కేసీఆర్ ఎన్నడూ ప్రజలముందుకు వచ్చి ఫిరాయింపుల గురించి మాట్లాడలేదని ఆక్షేపించారు. సభలో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వ్యవహరించలేదన్నారు. తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని ఆ పార్టీ నాయకత్వానికి దూరంగా ఉన్నాం.

### ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్? తీర్పువెలువరించిన నేపథ్యంలో బీఆర్ఎస్? కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సామాజిక మాధ్యమం ఎక్స్? వేదికగా స్పందించారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతికి క్లీన్? చీట్? ఇవ్వడం ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్? తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజని కేటీఆర్ అన్నారు. ఇది కేవలం తీర్పు కాదని, అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని కేటీఆర్? అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను వ్యక్తిగత లాభాల కోసం మార్చుకుంటే, స్పీకర్ దానికి ముద్ర వేస్తే ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని కేటీఆర్ ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని అన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో సమాధానం చెబుతారని వివరించారు.

# కస్తూర్బా పాఠశాలలు నిర్లక్ష్యపు నీడ

**మహబూబ్ నగర్ :** నాగర్ కర్నూల్ జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలు నిర్లక్ష్యపు నీడన కొనసాగుతున్నాయి. గత కొన్నేళ్లుగా విద్యార్థుల హాజరు, ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరుగుతోంది. దీంతో కస్తూర్బా పాఠశాలలకు విద్యార్థులు చేరుతున్న వారి సంఖ్య క్రమంగా పెరిగింది. పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన బా లికలు అత్యధిక శాతం 10, ఆ తర్వాత ఇం టర్ ఉన్నత చదువులకు కస్తూర్బాలు వేదికగా మారుతున్నాయి. దానికి తోడు ప్రభు త్వాలు కూడా నాణ్యమైన విద్యతోపాటు భోజనం కూడా అందించాలన్న ఉద్దేశంతో మెనూ పకడ్బందీగా అమలు చేయాలని భా రీగా నిధులు కేటాయించింది. ఇంతవరకు బాగానే ఉన్నా ప్రైవేటు పాఠశాల ఉత్తీర్ణత శాతం హాజరు శాతం క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో కొంతమంది బడి దొంగలు, ఉన్నత వర్గాలకు చెందిన కస్తూర్బా పాఠశాల టీచర్లు, ప్రత్యేక అధికారులు క్రమంగా కస్తూ ర్బా పాఠశాలల ప్రాధాన్యత తగ్గించాలన్న కుట్రకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులను వారి సామర్థ్యాల ను ఎప్పటికప్పుడు పరిశీలించి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యను అందించాల్సిన బాధ్యత ఉంది. దాంతోపాటు మెరుగైన భోజనం అందించేందుకు మెనూ పకడ్బందీ అమలుపరిచేలా పర్యవేక్ష ణ చేయాల్సి ఉంది. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి మెరుగుప రిచేందుకు రక్తహీనత నుండి కాపాడేందుకు తరచూ వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ ఇవన్నీ పర్యవేక్షించాల్సిన కొంతమంది అధికారులు ఉన్నత వర్గాల వారితో, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు కొమ్ముకా స్తూ కస్తూర్బా పాఠశాలల పర్యవేక్షణ గాలికి వదిలేసారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల నుండి తరచు ముడుపులు ముట్టజెప్పే వ్యక్తుల మాటలు నమ్మి జి ల్లా విద్యాశాఖ అధికారులు సైతం పట్టించుకోవడంలేదని విమర్శలు ఉన్నాయి. దానికి తోడు అనుకూలంగా ఉన్న ప్రత్యేక అధికారు లు, సిఆర్టి లను గూఢచారి వ్యవస్థగా ఏర్పా టు చేసుకొని వారికి అనుకూలంగా వ్యవహరించే వారికి అందలమెక్కిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం పనిచేసే వారిని టార్గెట్ చేసి మరీ హింసకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు విద్యార్థులకు అందించాల్సిన భోజనం పంపిణీ చేసే సరుకుల విషయంలో ఎక్కువ శాతం పంపిణీ చేసినట్లు రికార్డులు ఎక్కించి, చేయని పనులకు నకిలీ బిల్లులు సృష్టించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తీవ్ర విమర్శలు ఉ న్నాయి. జిల్లా డీఈవో కార్యాలయంలో కొం తమంది అక్రమంగా డిప్యూటేషన్ పై చొరబడి ఇలాంటి బడి దొంగలకు బద్ధకస్తులకు వంత పాడుతున్న వారు కూడా లేకపోలేదని విమర్శలున్నాయి. కొంత కాలంగా కస్తూర్బా పాఠశాలలో తరచూ అవినీతి అక్రమాలు, నెలల తరబడి పాఠశాలకు వెళ్లకపోయినా న కిలీ హాజరు రిజిస్టర్లు నమోదు చేస్తూ తప్పించుకు తిరిగారిగిన వారు ఉన్నారు. విద్యార్థులు స్నానం గదుల్లోకి వెళ్లి వీడియో రికార్డులు చేసి ఇతరులకు పంపిన టీచర్లపై కూడా చర్యలకు వెనుకబడిన పరిస్థితి. తిమ్మాజిపేట మండలం కస్తూర్బా పాఠశాలలో సీఆర్పీలు ప్రత్యేక అధికారుల మధ్య అంతర్యుద్ధం కొనసాగుతున్నప్పటికీ విద్యాశాఖ అ ధికారులు పట్టించుకోకపోవడంతో విద్యార్థులు వారి మధ్య నలిగిపోతున్నారు. తాజా గా నాగర్ కర్నూల్ జిల్లాలోని ఓ కస్తూర్బా పాఠశాలలో సుమారు 9 నెలల పాటు గ ర్భం దాల్చిన బాలిక అక్కడే ఉన్నప్పటికీ గుర్తించలేకపోయారు. చివరికి ప్రసవం అనంతరం ఈ ఘటన వెలుగులోకి రాగా సుమా రు వారం రోజులు గడుస్తున్నా ఇప్పటికీ సదరు కస్తూర్బా పాఠశాల బాధ్యులపై చర్యలకు వెనకడుగు వేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. సుమారు బద్ధకస్తులు, బడి దొంగలు పనిచేస్తున్న పాఠశాలలు, కస్తూర్బా పాఠశాలలు దాదాపు కొల్లాపూర్ నియోజకవర్గంలోనే అ ధికంగా ఉన్నాయని బాహాటంగా విమర్శలు ఉన్నాయి. ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం వహిస్తున్న కొల్లాపూర్ ప్రాంతంలోనే వరుస ఘటనలు చోటు చేసుకున్న పరిస్థితి. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కేవలం ప్రచారాలు ప్రకటనలకే పరిమి తం అవుతున్నారని ఈ వరుస ఘటనలతో మరోసారి రుజువైంది. 9 నెలల పాటు స దురు పాఠశాలలోనే ఉన్న బాలికను కనీసం తోటి బాలికలు, క్లాస్ టీచర్లు, వైద్య పరీక్షలు అందించే వైద్య సిబ్బంది, భోజనం అందించే వంట ఏజెన్సీలు, చివరగా పర్యవేక్షణ చేయాల్సిన ప్రత్యేక అధికారి, జిల్లా అధికారి సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించారని తేటతెల్లమైంది. ఈ ఘటన జరిగిన వెంటనే విచారణ కోసం వచ్చిన రాష్ట్ర ఉన్నతాధికారుల ముందే మరోసారి నిర్లక్ష్యం బయటపడింది. ఉడికి ఉడకని అన్నం వడ్డించి తమ నిర్లక్ష్యాన్ని అధికారి ముందే రుజువు చేసుకున్నారు. అనంతరం పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కి అందించగా ఇప్పటి వరకు సదరు అధికారులపై, బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు మాత్రం జంకుతున్న పరిస్థితి. దీని వెనక రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెర వెనుక కాపాడుతున్నారా తన పేరు చెప్పుకొని కిందిస్థాయినేతలే కాపాడుతున్నారా అ న్న అనుమానాలు సర్వత్ర వ్యక్తమవుతున్నా యి. కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని ఉన్నత వర్గానికి చెందినవారు కావడంతోనే ఆ వర్గం రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతోందని విమర్శలు ఉన్నాయి.




## రాష్ట్ర గవర్నర్‌గా ప్రమాణం స్వీకారం చేసిన శివప్రతాప్ శుక్లా

-మొదటిపేజీ తరువాయి

ప్రముఖులు హాజరయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపూర్‌లో 1952 ఏప్రిల్ 1న జన్మించిన శివప్రతాప్ శుక్లా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, యూపీ మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఇప్పటి వరకు హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా చేసిన శివప్రతాప్ శుక్లా తెలంగాణ గవర్నర్‌గా నియమితులయ్యారు.

### 1983లో బేజీపీ చేరిన శుక్లా

ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ జిల్లా రుద్రాపుర్ గ్రామంలో 1952 ఏప్రిల్? 1న శుక్లా జన్మించారు. అదే గ్రామంలో పాఠశాల విద్యా పూర్తి చేసి, గోరఖ్‌పూర్‌లో కాలేజీ విద్యా పూర్తి చేశారు. ఆ తర్వాత న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు. ఇంతకముందు శివ?పత్రాప్? మోదీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పని చేశారు. ఈయన విద్యార్థిగా ఉన్నప్పుడే ఏబీవీపీ సంస్థాగత కార్యదర్శిగా పని చేశారు. ఆ తర్వాత 1983లో బీజేపీలో చేరారు. 1989లో మొదటిసారి గోరఖ్?పూర్? నగర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనతాపార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ తర్వాత మళ్లీ 1991లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు.

### నాలుగు సార్లు ఎమ్మెల్యేగా

యూపీలో మొదటిసారి కల్యాణ్‌సింగ్ నేతృత్వంలో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వంలో విద్యాశాఖ సహాయమంత్రిగా స్వతంత్ర హోదాలో పని చేశారు. నాలుగు సార్లు 1993, 1996లలో ఎమ్మెల్యేగా ఎన్నికై విధులు నిర్వహించారు. 1996లో కల్యాణ్?సింగ్?, రామ్?ప్రకాశ్ గుప్తా, రాజనాథ్?ల ప్రభుత్వాల్లో మంత్రిగా పని చేశారు. 20 ఏళ్ల తర్వాత 2016 జూన్? 10వ తేదీన యూపీ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎంపికయ్యారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రిగా మోదీ ప్రభుత్వంలో బాధ్యతలు తీసుకున్నారు. అలా ఎనిమిదేళ్లపాటు 2022 జులై 5 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. మూడేళ్ల కిందట 2023 ఫిబ్రవరి 18న హిమాచల్?ప్రదేశ్? గవర్నర్?గా నియమితులయ్యారు. ఇప్పుడు తెలంగాణకు బదిలీ అయ్యారు.

మార్చి 5వ తేదీన గవర్నర్‌గా నియామకం

తెలంగాన నూతన గవర్నర్ శివప్రతాప్? శుక్లా? ఇంతకముందు హిమచల్? ప్రదేశ్? గవర్నర్?గా వ్యవహరించారు. తెలంగాణ గవర్నర్?గా ఉన్న జిష్ణుదేవ్? వర్మను మహారాష్ట్ర గవర్నర్?గా, తమిళనాడు గవర్నర్? ఆర్?ఎన్? రవిని పశ్చిమ బెంగాల్? గవర్నర్?గా నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి మార్చి 5వ తేదీన సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు పశ్చిమ బెంగాల్? గవర్నర్? సీవీ ఆనంద బోస్? రాజీనామాను కేంద్రం ఆమోదించారు. మంగళవారం తెలంగాణకు చేరుకున్న గవర్నర్? : రాష్ట్ర నూతన గవర్నర్? శివప్రతాప్? శుక్లా నియమితులు అవ్వడంతో ఉత్తర్?ప్రదేశ్?కి చెందిన శివ ప్రతాప్ శుక్లా మంగళవారం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. గవర్నర్‌కు సీఎం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ఇతర ఉన్నతాధికారులను పరిచయం చేశారు. ఇవాళ ఉదయం 11.30 నిమిషాలకు లోక్?భవన్?లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? ఎకే ?సింగ్ కొత్త గవర్నర్? శివప్రతాప్? శుక్లాతో ప్రమాణం చేయించారు.

## తెలంగాణలో 16 నుంచి వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఈదురు గాలులతో కూడిన వర్షానికి యాసంగి పంటలు గోధుమ, మొక్కజొన్న పంటలు నేలకొరిగి తీవ్రంగా దెబ్బతిన్నాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. అర్లి సబ్?స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్? సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జోరుగా కురిసిన వర్షానికి అర్లి, గోముత్రి, అంతర్గావ్, గుబిడి గ్రామాల్లో కోతకు వచ్చిన యాసంగి పంటలు చేతికి అందకుండా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఈదురుగాలులలో కూడిన వర్షానికి నేలరాలిన మొక్కజొన్న

ఈదురుగాలులతోకూడిన అకాలవర్షానికి మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడెం మండలంలో పలుచోట్ల మొక్కజొన్న నేలవాలింది. మధ్యాహ్నం ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో కొత్తపెల్లి– రౌతుగూడెం మధ్య గల ముత్యాలమ్మగడ్డలో సుమారు 70 ఎకరాలు మొక్కజొన్న నేలవాలింది. మరో 20 రోజుల్లో చేతికి వస్తుందనుకున్న పంట ఆ అకాల వర్షానికి నేలవాలి ఎందుకుపనికి రాకుండా పోయిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఓటాయి, రాంపురంలో వీచిన గాలులకు నాలుగు కరెంట్ స్తంభాలు, భారీవృక్షం నేలకొరడంతో కొద్దిసేపు సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

### స్తంభాలు నేలకూలాయి

జయశంకర్ భూపాలపల్లి మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో అకాల వర్షంతో జన జీవనం ఒక్కసారిగా స్తంభించింది. ఉరుములు మెరుపులతో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. కాళేశ్వరంలో గాలి వానకు పలుచోట్ల చెట్లు నేలకూలాయి. వివిధ ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు నేలకూలడంతో తీగలు తెగిపడ్డాయి. ఊహించని వర్షం కారణంగా మిర్చి పంట సాగు చేస్తున్న రైతులు పంట నష్టం వాటిల్లిందని ఆవేదన చెందుతున్నారు.

### తెగిపడిన విద్యుత్ తీగలు

సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దుబ్బాక పట్టణంలో వర్షం బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లోని చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపడటంతో పట్టణమంతా విద్యుత్? నిలిచిపోయింది. రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉరుములు, మెరుపుల హోరుతో ప్రజలు కొంత భయాందోళనకు గురయ్యారు.

## పొంగులేటిని వెంటాడుతున్న గులాబీ దళం

**ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని గులాబీ పార్టీ నేతలు వెంబడిస్తున్నారు. వదల బొమ్మాళి అన్నట్టుగా ఆయన గురించి రకరకాల ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే శ్రీనివాసరెడ్డి కుమార్ రెడ్డి మీద ఆరోపణలు వచ్చాయి. ఆయన సింగపూర్ నుంచి నిషేధిత వస్తువులను దిగుమతి చేసుకున్నారని విమర్శలు వినిపించాయి. ఈ సంఘటన తర్వాత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీద గులాబీ పార్టీ తీవ్రంగా దృష్టి సారించింది. అప్పట్లో ఆయన కంపెనీల మీద ఐటి అధికారులు దాడులు చేసిన నేపథ్యంలో.. ఈ వ్యవహారాన్ని గులాబీ పార్టీ తీవ్రంగా ప్రచారం చేసింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ముసలం తెస్తున్నారని ఆరోపణలు చేసింది. సరిగ్గా దీపావళికి ముందు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గులాబీ పార్టీ నేతలను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ నేతల అక్రమాలకు సంబంధించి ఆటం బాంబులు పేలబోతున్నాయని హెచ్చరించారు. అయితే పొంగులేటి చేసిన వ్యాఖ్యలు తగ్గట్టుగా సంచలన వ్యవహారాలు ఏవీ వెలుగులోకి రాలేదు. ఇక ఇప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీకి సంబంధించి ఒక కీలక విషయాన్ని గులాబీ నేతలు బయటికి తీసుకొచ్చారు. రాజేంద్రనగర్ ప్రాంతంలో రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీ అక్రమంగా కంకర క్రషింగ్ చేపడుతోందని ఆరోపించారు. గులాబీ నేతలు దాసోజు శ్రవణ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, క్రిశాంక్ రాఘవ కన్స్ట్రక్షన్ కంపెనీ నిర్వహిస్తున్న క్రషర్ వద్దకు వెళ్లారు. కొండలను మొత్తం పొంగులేటి కంపెనీ పిండి చేస్తోందని మండిపడ్డారు. గులాబీ నేతల ఆరోపణల నేపథ్యంలో పొంగులేటి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న రాఘవ కంపెనీ వివరణ ఇచ్చింది. తాము నిబంధనలకు వ్యతిరేకంగా ఏ పనీ చేయడం లేదని పేర్కొంది. అన్ని అనుమతులు తీసుకున్న తర్వాతే క్రషర్ నిర్వహిస్తున్నామని పేర్కొంది. గులాబీ నేతలు అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని.. ఆ విమర్శలు మొత్తం సత్య దూరమని స్పష్టం చేసింది. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తే లీగల్ నోటీసులు జారీ చేస్తామని పేర్కొంది.

# సంపాదకీయం

## ప్రపంచాన్ని వణికిస్తున్న చమురు భయాలు

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో చమురు కీలక స్థానం కలిగిన వనరు. ఆధునిక పారిశ్రామిక వ్యవస్థలన్నీ ఇంధనంపై ఆధారపడి నడుస్తున్నాయి. అందువల్ల ప్రపంచంలో ఎక్కడైనా యుద్ధం, రాజకీయ ఉద్రిక్తతలు లేదా అంతర్జాతీయ సంబంధాల్లో మార్పులు చోటుచేసుకున్నప్పుడు మొదట ప్రభావం చూపే రంగం చమురు మార్కెట్. చరిత్రను పరిశీలిస్తే యుద్ధాలు మరియు చమురు ధరల మధ్య గాఢమైన సంబంధం కనిపిస్తుంది. ముఖ్యంగా 1973 చమురు సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బగా నిలిచింది. ఆ సంఘటన తరువాత ప్రపంచం చమురు రాజకీయాలను మరింత జాగ్రత్తగా పరిశీలించడం ప్రారంభించింది. ప్రస్తుతం పశ్చిమ ఆసియా ప్రాంతంలో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో చమురు ధరల పెరుగుదలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 1973లో జరిగిన అరబ్ ఇజ్రాయిల్ యుద్ధం అనంతరం ఏర్పడిన చమురు సంక్షోభం ఆధునిక ప్రపంచ చరిత్రలో కీలక మలుపుగా నిలిచింది. 1973 అక్టోబర్ నెలలో ప్రారంభమైన ఈ సంఘటనకు మూలం అరబ్ దేశాలు మరియు ఇజ్రాయిల్ మధ్య ఉన్న దీర్ఘకాలిక వైరం. అక్టోబర్ 6న ఈజిప్ట్ మరియు సిరియా సంయుక్తంగా ఇజ్రాయిల్‌పై దాడి చేయడంతో యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధాన్ని ప్రపంచం "యోమ్ కిప్పూర్ యుద్ధం"గా కూడా పిలుస్తుంది. ఈ పోరాటంలో అమెరికా ఇజ్రాయిల్‌కు బహిరంగ మద్దతు ప్రకటించింది. దీనికి ప్రతిగా అరబ్ దేశాలు అమెరికా మరియు పాశ్చాత్య దేశాలపై ఆర్థిక ఒత్తిడి తేవాలని నిర్ణయించాయి. ఈ సందర్భంలో చమురు ఉత్పత్తి దేశాల సమాఖ్య అయిన ాఖఇఅ కీలక నిర్ణయం తీసుకుంది. అమెరికా, పాశ్చాత్య దేశాలకు చమురు సరఫరాను తగ్గిస్తూ ఆంక్షలు విధించింది. ఈ నిర్ణయం ప్రపంచ మార్కెట్‌ను కుదిపేసింది. అప్పటివరకు ఒక బ్యారెల్ చమురు ధర సుమారు 3 డాలర్ల పరిధిలో ఉండగా కొన్ని నెలల్లోనే అది 12 డాలర్లకు పైగా పెరిగింది. ధరలు నాలుగు రెట్లు పెరగడం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పెద్ద షాక్‌గా మారింది. ఈ సంక్షోభం కారణంగా అమెరికా మరియు యూరప్ దేశాల్లో ఇంధన కొరత తీవ్రంగా కనిపించింది. పెట్రోల్ బంకుల వద్ద పొడవైన క్యూలు కనిపించాయి. అనేక దేశాల్లో ప్రభుత్వం ఇంధన వినియోగాన్ని పరిమితం చేయాల్సి వచ్చింది. కొన్ని దేశాల్లో వారానికి కొన్ని రోజులు మాత్రమే వాహనాలు నడపాలని ఆంక్షలు విధించారు. పరిశ్రమల ఉత్పత్తి తగ్గిపోయింది. రవాణా ఖర్చులు పెరిగాయి. ఫలితంగా ద్రవ్యోల్బణం పెరిగి ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొంది. ఈ సంఘటన ప్రపంచ దేశాలకు ఒక పెద్ద పాఠంగా మారింది. చమురు సరఫరా కొన్ని దేశాల చేతుల్లో ఉండటం ఎంత ప్రమాదకరమో అప్పుడే స్పష్టమైంది. అందుకే తరువాతి కాలంలో అమెరికా, యూరప్ దేశాలు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి పెట్టాయి. అణుశక్తి, సహజవాయువు, పునరుత్పాదక ఇంధన వనరులపై పరిశోధనలు వేగం పుంజుకున్నాయి. అయినప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికీ చమురు మీదే ఎక్కువగా ఆధారపడి ఉంది. చమురు ధరల పెరుగుదల చరిత్రలో 1973 తర్వాత కూడా పలుమార్లు చోటుచేసుకుంది. 1979లో ఇరాన్ విప్లవం సమయంలో మరోసారి చమురు ధరలు భారీగా పెరిగాయి. అప్పట్లో ఇరాన్‌లో రాజకీయ అస్థిరత కారణంగా చమురు ఉత్పత్తి తగ్గిపోయింది. ఫలితంగా ప్రపంచ మార్కెట్లో కొరత ఏర్పడి ధరలు మళ్లీ పెరిగాయి. తరువాత 1990లో ఇరాక్ కువైట్‌పై దాడి చేసినప్పుడు కూడా చమురు మార్కెట్ కుదేలైంది. 2003లో ఇరాక్ యుద్ధం, 2011లో అరబ్ స్ప్రింగ్ ఉద్యమాలు కూడా చమురు ధరలపై ప్రభావం చూపాయి. ప్రస్తుతం పశ్చిమ ఆసియా ప్రాంతంలో మళ్లీ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఎతీజీని మరియు ఎబతీజీవశ్రీ మధ్య పెరుగుతున్న విభేదాలు అంతర్జాతీయ రాజకీయాలను కలవరపెడుతున్నాయి. ఈ పరిణామాల్లో జనితిబివట ాబిజీబివబ కూడా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పాత్ర పోషిస్తోంది. ఈ మూడు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగితే పశ్చిమ ఆసియాలో యుద్ధ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. పశ్చిమ ఆసియా ప్రాంతం ప్రపంచ చమురు నిల్వలలో అత్యధిక వాటా కలిగిన ప్రాంతం. ఈ ప్రాంతం నుంచి ప్రపంచ మార్కెట్‌కు పెద్ద మొత్తంలో చమురు సరఫరా జరుగుతుంది. అందువల్ల అక్కడ యుద్ధం లేదా రాజకీయ సంక్షోభం తలెత్తితే వెంటనే చమురు ధరలు పెరిగిపోతాయి. ముఖ్యంగా హోర్ముజ్ సముద్ర మార్గం ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో గణనీయమైన భాగం రవాణా అవుతుంది. ఆ మార్గం ప్రమాదంలో పడితే ప్రపంచ మార్కెట్‌లో భారీ అస్థిరత తలెత్తుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చమురు ధరల పెరుగుదల మొదట ప్రభావం చూపేది ఇంధన ధరలపైనే. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో రవాణా ఖర్చులు పెరుగుతాయి. ట్రక్కులు, బస్సులు, రైళ్లు వంటి రవాణా వ్యవస్థల ఖర్చులు పెరగడం వల్ల వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. వ్యవసాయ రంగం కూడా దీనికి మినహాయింపు కాదు. ట్రాక్టర్లు, పంపుసెట్లు, ఎరువుల తయారీ అన్నీ ఇంధనంపై ఆధారపడి ఉంటాయి. అందువల్ల రైతులకు ఉత్పత్తి వ్యయం పెరుగుతుంది. భారతదేశం వంటి దేశాలకు ఈ పరిస్థితి మరింత క్లిష్టంగా ఉంటుంది. ఎందుకంటే భారత్ తన అవసరాలకు కావలసిన చమురులో ఎక్కువ భాగాన్ని విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగితే దేశీయ మార్కెట్లో కూడా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం సహజం. ఇది ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థపై కూడా ఒత్తిడి పెంచుతుంది. సబ్సిడీలు పెరగడం లేదా పన్నుల తగ్గింపు వంటి చర్యలు తీసుకోవాల్సి వస్తుంది. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవన విధానాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. రవాణా ఖర్చులు పెరగడంతో కూరగాయలు, ధాన్యాలు, అవసర వస్తువుల ధరలు పెరుగుతాయి. విద్యుత్ ఉత్పత్తి ఖర్చులు పెరగడంతో విద్యుత్ చార్జీలు కూడా పెరిగే అవకాశముంది. ఈ పరిస్థితి మొత్తం ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. ఇటీవలి కాలంలో వంటగ్యాస్ ధరల పెరుగుదల కూడా ప్రజలపై అదనపు భారం మోపుతోంది. ముఖ్యంగా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధరలు పెరగడం హోటల్ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. రెస్టారెంట్లు, చిన్న హోటళ్లు, టీ దుకాణాలు వంటి వ్యాపారాలు ఎక్కువగా కమర్షియల్ సిలిండర్లపై ఆధారపడుతుంటాయి. ధరలు భారీగా పెరగడంతో వారి వ్యాపార ఖర్చులు కూడా పెరిగాయి. ఈ పరిస్థితిలో కొంతమంది వ్యాపారులు తమ వ్యాపారాన్ని కొనసాగించడం కష్టమై హోటళ్లను తాత్కాలికంగా మూసివేస్తున్నారు. మరికొందరు ధరలను పెంచడం ద్వారా నష్టాలను తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే దీనివల్ల వినియోగదారులపై భారం మరింత పెరుగుతోంది. సాధారణంగా ఒక ప్లేట్ భోజనం లేదా టీ ధర కూడా పెరగడం ప్రజల దైనందిన ఖర్చులను ప్రభావితం చేస్తోంది. చమురు ధరల పెరుగుదల ఒక దేశం లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం అయ్యే సమస్య కాదు. ఇది ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే ఆర్థిక సమస్య. అందువల్ల దీనికి పరిష్కారం కూడా అంతర్జాతీయ సహకారంతోనే సాధ్యమవుతుంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అభివృద్ధి, పునరుత్పాదక శక్తి వినియోగం, ఇంధన వినియోగంలో పొదుపు వంటి చర్యలు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రపంచ దేశాలు సౌరశక్తి, గాలిశక్తి, జలశక్తి వంటి పునరుత్పాదక ఇంధన వనరులపై ఎక్కువ దృష్టి పెట్టడం కూడా ఇదే కారణంతో. చమురు ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి బయటపడటం ద్వారా ఇలాంటి సంక్షోభాల ప్రభావాన్ని తగ్గించవచ్చని భావిస్తున్నారు. అయితే ఈ మార్పు ఒక్కరోజులో జరగదు. ఇంకా చాలా కాలం వరకు చమురు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన ఇంధన వనరుగా కొనసాగుతుందనే అభిప్రాయం ఉంది. చరిత్ర చెబుతున్న ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే యుద్ధాలు ఎప్పుడూ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తాయి. ముఖ్యంగా చమురు వంటి వ్యూహాత్మక వనరుల విషయంలో యుద్ధాల ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుంది. 1973 చమురు సంక్షోభం దీనికి స్పష్టమైన ఉదాహరణ. ఆ సంఘటన ప్రపంచాన్ని ఇంధన రాజకీయాల గురించి కొత్తగా ఆలోచించేటట్లు చేసింది. ప్రస్తుతం కూడా పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రపంచం మళ్లీ అదే భయాలను ఎదుర్కొంటోంది. యుద్ధం మరింత విస్తరించినట్లయితే చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. అది ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అందువల్ల శాంతి, దౌత్య చర్చలు, అంతర్జాతీయ సహకారం ద్వారా సమస్యలను పరిష్కరించడం మాత్రమే శాశ్వత మార్గం.

# అధికారమే లక్ష్యంగా గవర్నర్ల మార్పు!

ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించేందుకు భారత ఎన్నికల కమిషన్ సిద్ధమవుతున్న సమయంలో గత వారం అకస్మాత్తుగా తొమ్మిది రాష్ట్రాల్లో జరిగిన గవర్నర్ల మార్పు రాజకీయ వర్గాలలో విస్మయం కలిగించింది. ముఖ్యంగా ఎన్నికలకు సిద్ధమవుతున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ గవర్నర్‌లను మార్చడం ప్రాధాన్యత సంతరింప చేసుకుంది. గతంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాలు రాజ్‌భవన్‌లను 'రాజకీయ పునరావాస కేంద్రాలు'గా మార్చారని విమర్శలు చెలరేగగా, ప్రస్తుతం అవి బిజెపి 'వార్‌రూమ్'లుగా మారినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలకు అడుగడుగునా అడ్డుపడుతూ, అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను ఆమోదింపకుండా, మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాలను అసెంబ్లీలలో చదవకుండా 'రాజకీయ పాత్రలు' వహిస్తూ ఉండటంతో ఈ వివాదాలు సుప్రీంకోర్టు ముందుకు కూడా వెళ్లడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో పశ్చిమబెంగాల్ గవర్నర్ ఆనంద బోస్ అర్ధాంతరంగా రాజీనామా చేయడం, ఆయన స్థానంలో తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిని నియమించడం రాజకీయ వర్గాలలో కలకలం రేకెత్తిస్తున్నది. ఈ మార్పులు 'పరిపాలన సామర్థ్యం' కోసం కాకుండా, లోతయిన రాజకీయ ఎత్తుగడలతో భాగంగానే జరిగిన్నట్లు సర్వత్రా విశ్వసిస్తున్నారు. ఐపిఎస్ అధికారిగా పనిచేసి, నాగాలాండ్‌లో తిరుగుబాటు వర్గాలతో శాంతి ఒప్పందం కుదర్చడంలో విజయవంతమై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టిని రవి ఆకర్షించారు. నిఘా, జాతీయ భద్రతా విభాగాలలో పనిచేసిన అనుభవం ఉండడంతో సున్నితమైన నాగాలాండ్ గవర్నర్‌గా నియమించారు. అయితే, అక్కడ బిజెపి భాగస్వామిగాగల సంకీర్ణ ప్రభుత్వం ఆయన తీరు నచ్చక ఆయనను బదిలీ చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడంతో ఆయనను తమిళనాడు గవర్నర్‌గా నియమించి 'పదవోన్నతి' కల్పించారు. తమిళనాడులో అసెంబ్లీ ఆమోదించిన సుమారు 20 బిల్లులను ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడంతో అక్కడి ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. గవర్నర్ చర్యను 'చట్టవ్యతిరేకం' అంటూ అత్యున్నత న్యాయస్థానం చివాట్లు పెట్టింది. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ ప్రతిపాదించిన ఓ మంత్రితో ప్రమాణ స్వీకారం చేయించేందుకు నిరాకరించడంతో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. ఎన్నికైన ప్రభుత్వ నిర్ణయాలను అడ్డుకునే అధికారం గవర్నర్‌లకు లేదని ధర్మాసనం స్పష్టం చేయడంతో ఆయన చివరకు ప్రమాణస్వీకారం చేయించారు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాలలో బిజెపి అధికారంలో ఉన్న అసోంలో మరోసారి గెలుస్తామని ధీమాతో ఉండగా, కేవలం పశ్చిమబెంగాల్‌లో మాత్రమే ఎట్లాగైనా అధికారంలోకి



రావాలనే పట్టుదలతో ఉంది. ఉత్తరాదిన, ఈశాన్య రాష్ట్రాలలో దాదాపు అన్ని రాష్ట్రాలలో బిజెపి ప్రభంజనం వీస్తున్నా ఈ రాష్ట్రంలో మాత్రం అధికారంలోకి రాలేకపోతున్నది. గత ఎన్నికలలో అధికారంలోకి వచ్చేందుకు అన్ని అస్త్రాలు ప్రయోగించినా కాంగ్రెస్, సిపిఎంలను పక్కకు నెట్టి ప్రధాన ప్రతిపక్షంగా మాత్రమే చోటు సంపాదింపగలిగింది. అందుకనే, ఈ పర్యాయం లోక్‌భవన్ కేంద్రంగా అధికారంలోకి వచ్చేందుకు వ్యూహంలో భాగంగా అందుకు సమర్థుడని భావించి ఆర్ఎన్ రవిని ఇక్కడకు బదిలీ చేసినట్లు పలువురు భావిస్తున్నారు. గవర్నర్‌ల మార్పును ప్రకటించేందుకు కొన్ని గంటల ముందే బెంగాల్ గవర్నర్ ఆనంద్ బోస్ తన రాజీనామాను ప్రకటించారు. ఢిల్లీలో పెద్దలను కలిసేందుకు వెళ్లిన ఆయన అకస్మాత్తుగా ఈ నిర్ణయం ప్రకటించారు. అందుకు ఎటువంటి కారణాలు ప్రకటించలేదు. కేవలం 'వ్యక్తిగత, ఆరోగ్య' కారణాలు అంటూ పొడిపొడిగా చెప్పుకొచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా మమతా ప్రభుత్వాన్ని ఎన్నికల సమయంలో ఇరకాటంలో పడవేయలేరనే ఆయనను అర్ధాంతరంగా బదిలీ చేసినట్లు పలువురు భావిస్తున్నారు. మే, 2025లో రాజ్‌భవన్‌లో ఓ తాత్కాలిక మహిళా ఉద్యోగిని తనను గవర్నర్ లైంగికంగా వేధించారని చేసిన ఆరోపణలు దేశవ్యాప్తంగా కలకలంరేపాయి. ఆ ఆరోపణలకు సంబంధించిన కేసు ఇంకా పోలీసులవద్దే ఉంది. అందుకనే మమతా ప్రభుత్వం పట్ల కఠినంగా వ్యవహరింపలేదని బిజెపి అధిష్టానం భావించి, ఆయనకు ఉద్వాసన పలికినట్లు తెలుస్తున్నది. అయితే, లోక్‌భవన్‌ను 'బిజెపి వార్‌రూమ్'గా మార్చితే తమిళనాడులో ఎంకె స్టాలిన్ సహనంతో, మర్యాదగా వ్యవహరించారు. న్యాయస్థానాలకు వెళ్లారు గాని గవర్నర్‌ను వీధులలో నిలదీసే ప్రయత్నం చేయలేదు. కానీ, మమతా రాజకీయ ప్రస్థానం వీధి పోరాటాల నుండి వచ్చింది. ఆమె ఇడీ, సిబిఐ కార్యాలయాలపై దాడులకు సైతం వెనకాడటం లేదు. చివరకు ఎన్నికల కమిషన్‌ను సుప్రీంకోర్టులో దోషిగా నిలబెట్టి, తానే స్వయంగా వాదించారు. స్టాలిన్‌తో వ్యవహరించినట్లు ఆమెతో వ్యవహరిస్తే ఆమె గాండ్రిస్తారు. ఇప్పటికే బిజెపి నేతలను 'బైటవారు', తాను 'బెంగాల్ కుమార్తె' అంటూ రాజకీయ ప్రజలలో గుర్తింపు పొందుతున్న ఆమెను ప్రజలకు మరింత దగ్గర చేసేందుకే రవి దోహదపడే ప్రమాదం కూడా లేకపోలేదు. ముఖ్యంగా ఎన్నికల ప్రకటన వెలువడగానే రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలు తీసుకోలేదు. మొత్తం ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో ఉంటుంది. పరోక్షంగా గవర్నర్ అజమాయిషీలో ఉంటుంది. ఆ విధంగా మమతను ఓడించేందుకు లోక్‌భవన్ నుండి రవి ద్వారా పావులు కదిపేందుకు బిజెపి ఎత్తుగడగా కనిపిస్తున్నది. ఇప్పుడు బిజెపి ఎన్నికలలో విజయం కోసం ఓటర్లపై, బాలట్ బాక్స్ లపై కాకుండా ఎన్నికల కమిషన్, గవర్నర్లపై ఎక్కువగా ఆధారపడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఎన్నికలు జరిగే రాష్ట్రాలలో ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో చేపట్టిన ఎస్ఐఆర్‌ను సైతం ఈ దృష్టాంతంతోనే చాలామంది చూస్తున్నారు. అయితే, బిజెపికి క్షేత్రస్థాయిలో ప్రజలలో పట్టగలిగిన నాయకత్వం, ప్రజాకర్షణ కలిగిన నాయకత్వం లేకపోవడంతో కేంద్రం ఎన్ని ఎత్తుగడలు వేసినా అవి వికటించి, ప్రతికూలంగా మారుతున్నాయని విషయాన్ని మరచిపోతున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా లక్షల సంఖ్యలో ఓటర్లను తొలగించగా, బెంగాల్‌లో గత ఎన్నికలలో గెలిచినా అభ్యర్థికి వచ్చిన మెజారిటీ ఓట్లకు మించి ఎక్కువ ఓట్లను 35 నియోజకవర్గాలలో తొలగించారని చెబుతున్నారు. ఆ విధంగా ఆయా నియోజక వర్గాలలో ఫలితాలను తారుమారు చేయాలనే వ్యూహం కనిపిస్తుంది. అయితే, ఆ విధంగా ఓట్లు తొలగించిన 35 నియోజకవర్గాలలో 22 బిజెపి అభ్యర్థులు గెలుపొందిన నియోజక వర్గాలు కావడం గమనార్హం. అంటే ఎస్ఐఆర్ ప్రక్రియ బిజెపి అభ్యర్థులకు ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది. పైగా, గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత బెంగాల్‌లో బిజెపి అంతర్గత కుమ్ములాటలతో బలహీనం అవుతూ వస్తున్నది. పలువురు కీలక నాయకులు పార్టీని విడిచిపెట్టారు లేదా క్రియాశీలకంగా పనిచేయడం లేదు. ఆ ఫలితంగానే 2024 లోక్‌సభ ఎన్నికలలో ఆ పార్టీ ఎంపిల సంఖ్య 18 నుండి 12కు తగ్గింది. దశాబ్దాలుగా పార్టీకోసం పనిచేస్తున్న నాయకులకు, ఇటీవల పార్టీలో చేరిన నాయకులకు మధ్య సయోధ్య కనిపించడం లేదు. కేంద్ర నాయకత్వం ఎంతగా ప్రయత్నిస్తున్నా ఐకమత్యంగా వారితో పనిచేయించడం కనిపించడం లేదు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా పలు సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్లు మమతా ప్రజలకు దగ్గరవుతున్నారు. ముఖ్యంగా మహిళలలో ఆమె తిరుగులేని నాయకురాలు. మమత 'స్థానిక- బయటివారు' ప్రచారంతో ఇతర రాష్ట్రాలలో మాదిరిగా ప్రధాని మోడీ, అమిత్ షా వంటి నేతల ప్రచారం ఈ రాష్ట్రంలో బిజెపికి ప్రతికూలంగా మారే ప్రమాదం ఉంది.

# వ్యర్థంగా మారిన ధూమపాన ప్రకటనలు

సొలనేసి కుటుంబానికి చెందిన ఒక చిన్న మొక్క ద్వారా తయారీ వల్ల పొగ విడుదల అవుతున్నందు వలన దీనికి 'పొగాకు' అనే పేరు వచ్చింది. దీని ఆకుల నుండి సిగరెట్లు, చుట్టలు తయారు చేస్తారు. దీనిని కొన్ని రకాల తాంబూలాలలో కూడా ఉపయో గిస్తున్నారు. క్రీస్తు పూర్వం 1400 ఏళ్ల నాడే పొగాకు వాడకం మొదలైంది. ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాల్లోని స్థానిక తెగల వారు పొగాకును దేవుని కానుకగా పరిగణించే వారు. వేడుకల్లో పొగ తాగేవారు. పొగాకు చుట్టల నుంచి వెలువడే ధూమ మేఘాల ద్వారా తమ ప్రార్థనలు భగవంతుని చేరుకుంటాయని వారు నమ్మేవారు. యూరోపియన్లు అమెరికాలో అడుగు పెట్టడం ప్రారంభమయ్యాక క్రీస్తుశకం 16వ శతాబ్దం నాటికి పొగాకు క్రమంగా యూరోపియన్ దేశాలకు, ఆ తర్వాత శరవేగంగా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించింది. బ్రిటిష్ వారి ద్వారా పొగాకు భారత దేశానికి చేరుకుంది. పొగాకు పరిచయం కావడానికి ముందు భారత దేశంలో ఎక్కువగా గంజాయి తోనే పొగ తాగేవారు. ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటు లోకి వచ్చిన తొలినాళ్లలో పొగాకును ఔషధంగా పరిగణించే వారు. సిగరెట్ల కంపెనీలు వైద్యులతో వ్యాపార ప్రకటనలు ప్రచారం చేసుకునేవి. 20వ శతాబ్దిలో సగానికి సగం కాలం ఇలాగే గడిచింది. పొగాకు వల్ల క్యాన్సర్ వంటి అనర్థాలు తలెత్తు తున్నట్లు గుర్తించిన తర్వాత పరిస్థితిలో మార్పు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహా పలు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలు పొగాకు వ్యతిరేక ప్రచారం ప్రారంభించాయి. పలు ప్రభుత్వాలు కూడా పొగాకు వాడకంపై ఆంక్షలు అమలులోకి తెచ్చాయి. బొలీవియా మరియు పెరూ పొగాకు జన్మస్థలంగా పరిగణించ బడతాయి. క్రిస్టోఫర్ కొలంబస్ యాత్రల ద్వారా ఐరోపాకు తీసుకు రాబడినట్లు, అలా పొగాకు సాగు క్రమంగా ఉత్తర అమెరికా, చైనా, భారతదేశం, పూర్వ యుఎస్ ఎస్ఆర్ భూభాగంలో, ట్రాన్స్‌కా కాసియా, ఉజ్బెకిస్తాన్, కజకిస్తాన్, మోల్డోవా, ఉక్రెయిన్, క్రిమియా మరియు క్రాస్నోదర్ భూభాగంలో పెంచడం క్రమానుగతంగా జరిగాయి. ప్రపంచ వ్యాప్తంగా 110 కోట్ల మంది పొగ తాగుతున్నారని, ఏటా పొగాకు కారణంగా 70లక్షల మంది మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ప్రపంచం లోనే అత్యధిక శాతం కిరిబాటి దీవిలో మూడులో రెండొంతుల మంది మగవాళ్లు ధూమపానానికి అలవాటు పడ్డారు. మూడొంతుల మంది ఆడవాళ్లు కూడా పొగ తాగుతున్నారు. యూరప్‌లోని మాంటెనెగ్రో దేశంలో 46శాతం మంది ప్రజలకు పొగతాగే అలవాటుంది. గ్రీస్‌లో 50శాతం మంది మగవాళ్లు, 35శాతం



మంది ఆడవాళ్లు ధూమపానం చేస్తారు. ప్రపంచం లోనే అత్యధికంగా ఈస్ట్ తైమూర్‌లో 80శాతం మంది మగవాళ్లు పొగ తాగుతారు. కానీ 6శాతం మంది ఆడవాళ్లకు మాత్రమే ఆ అలవాటుంది. రష్యాలో 15ఏళ్లు పైబడిన మగవాళ్లలో 60శాతం మంది పొగ తాగుతున్నారు. 23శాతం మంది మహిళలకు ఆ అలవాటుంది. ఇక తక్కువగా పొగ తాగేవారు ఉండే దేశాలు...ఘనా, ఇథియోపియా, నైజీరియా, ఎరిత్రియా, పనామా... ఈ ఐదు దేశాలూ అతి తక్కువగా పొగ తాగే దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. ఆఫ్రికాలో 14శాతం మంది మాత్రమే పొగ తాగుతారని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. ఇటీవలి కాలంలో అవగాహన కార్యక్రమాల ఫలితంగా భారత దేశంలో పొగతాగే వారి సంఖ్య 33.8 శాతం నుంచి 23 శాతానికి తగ్గినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్లు, బీడీలు, సిగార్లు, హుక్కా వంటి ధూమపానం, గుట్కా నమలడం కోసం పొగాకును వివిధ రకాలుగా విక్రయిస్తారు. నికోటిన్ అనేది పొగాకులో ఉండే ప్రధాన విష పదార్థం. ఇది ధూమపానం వ్యసనానికి దారితీస్తుంది. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికం. పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఊపిరి తిత్తులకు ముప్పు వాటిల్లి ఎంఫసియా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ ఫల్మనరీ డిసీజ్ లాంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకుతాయి. మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా పీల్చేవారికి కూడా ప్రమాదమే. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న కేన్సర్‌లు, గుండె జబ్బులు, నాన్-కమ్యూనికెబుల్ వ్యాధులు (ఎన్‌సిడిలు) వంటి దీర్ఘకాల శ్వాసకోశ వ్యాధులు ధూమపానం వలనే సంభవిస్తాయి. పొగాకు తాగేవారు శ్వాస సంబంధిత సమస్యలను కలిగి ఉంటారు ఎందుకంటే, పొగాకు ఊపిరి తిత్తులను పూర్తిగా ప్రమాదానికి గురి చేస్తుంది. అంతేకాకుండా, వీరిలో అధిక శ్లేష్మంతో కూడిన దగ్గు కూడా వస్తుంది. 80% కంటే ఎక్కువ ఊపిరితిత్తుల క్యాన్సర్ మరణాలకు ధూమపానం కారణమని తెలింది. సిగరెట్లలో 70కి పైగా హానికరమైన క్యాన్సర్ కలిగించే రసాయనాలు ఉంటాయి. కో విడ్ మహమ్మారి విజృంభించిన నేపథ్యంలో పొగ త్రాగడం చాలా వరకు తగ్గింది. పొగ తాగడం నేరుగా ఊపిరి తిత్తుల పై ప్రభావం చూపే విషయం వల్ల భయం ప్రధాన కారణం అయితే, లాక్ డౌన్ కట్టుదిట్టమైన చర్యల వల్ల షాపులు ఎక్కువ సమయం మూసి ఉండడం, ఇళ్లనుండి బయటికి వెళ్ళలేక పోవడం ధూమపానానికి ప్రతిబంధకాలుగా మారడం పొగాకు వాడకం తగ్గడానికి కొన్ని కారణాలు.

# బెండకాయ నీరు తాగితే ఆశ్చర్యపోయే ప్రయోజనాలు!



ఈ వేసవి కాలంలో బెండకాయ విరివిగా లభిస్తుంది. పిల్లలు, పెద్దలు అందరూ ఈ బెండకాయను ఇష్టపడతారు. కానీ, బెండకాయ నీరు కూడా తాగొచ్చని మీకు తెలుసా..? అవును, 4-5 బెండకాయలను చిన్న ముక్కలుగా కోసి రాత్రిపూట ఒక గ్లాసు నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం ఈ నీటిని తాగడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయో మీకు తెలుసా? విటమిన్ ఎ, సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న బెండకాయ నీళ్లు తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఓక్రా వాటర్‌ను ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగిన లేడీఫింగర్ వాటర్ ఉదయం ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఆకలి తగ్గుతుంది. దీంతో వేగంగా బరువు తగ్గుతారు.బెండకాయలో సల్యూబుల్ ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో గ్లూకోజ్ ఆకర్షణను తగ్గించి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. బెండకాయ నీటిని ప్రతిరోజూ తాగడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుకోవచ్చు. బెండకాయలో ఉండే రసాయనం పొట్టలోని ఆమ్లాలను తటస్థం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా గ్యాస్, అజీర్ణం, కడుపు సమస్యలను నివారించవచ్చు. ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న ఓక్రా వాటర్ తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. బెండకాయ నీరు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విటమిన్ కె, కాల్షియం సమృద్ధిగా ఉండే ఓక్రా వాటర్ బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది. ఓక్రా వాటర్ తాగడం వల్ల కంటి చూపు కూడా మెరుగుపడుతుంది. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్న లేడీఫింగర్ వాటర్ చర్మానికి కూడా మేలు చేస్తుంది. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. ఇది రక్తంలో చక్కెరను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల కార్బోహైడ్రేట్ శోషణ కూడా నెమ్మదిస్తుంది. ఇది ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

# గ్లాస్ బార్లీ తీసుకుంటే శరీరంలో జరిగే మార్పు..



బార్లీ వాటర్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. డైలీ ఉదయాన్నే బార్లీ నీరు తాగడం వల్ల బరువు తగ్గుతుంది. ఇంకా శరీరంలోని వేడి తగ్గుతుంది.. అధిక కొలెస్ట్రాల్ తగ్గడంతోపాటు..బాడీ క్లీన్ అవుతుంది. బార్లీ తీసుకోవడం శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. బార్లీ అనేది అనేక పోషకాలను కలిగి ఉన్న ధాన్యం. బార్లీని తరచుగా తీసుకోకపోయినా, ఎండాకాలంలో బార్లీ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బార్లీలో ఇనుము, భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం, ఫోలేట్, నియాసిన్, విటమిన్లు, సోడియం, పొటాషియం, మాంగనీస్, ప్రోటీన్, శక్తి, రాగి, జింక్ మొదలైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే.. దీనిని గరిబోళ్ల సంజీవని.. లేదా.. పానీయంగా పేర్కొంటారు. ఎందుకంటే ఇది తక్కువ ఖర్చుతో కూడిన, అత్యంత పోషకమైన ఆరోగ్య పానీయం. ఇది శరీరానికి చలువ చేయడంతోపాటు.. పలు అనారోగ్య సమస్యలకు నివారణిగా పనిచేస్తుంది.బార్లీ నీరు తాగడం వల్ల శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఇది రుచికరంగా కూడా ఉంటుంది. ఇది పేగు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారు బార్లీ నీటిని తమ ఆహారంలో చేర్చుకోవచ్చు.బార్లీ నీరు తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. మీకు కూడా అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటే, మీరు ఈ ఆరోగ్యకరమైన నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. మహిళలు తరచుగా మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటారు. బార్లీ నీరు తాగడం వల్ల ఐుఎలు మరియు ఇతర మూత్ర సమస్యలను నివారించవచ్చు. ఇది మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఆరోగ్యకరమైన పానీయం. బార్లీ నీరు తాగడం వల్ల మూత్రపిండాల సమస్యలు నివారిస్తుంది. ఇంకా మూత్రపిండాల్లో రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. బార్లీ నీటిని ఎలా తయారు చేయాలి: కొంచెం బార్లీని లేదా మూడు నాలుగు స్పూన్ల బార్లీ పొడిని తీసుకొని ఒక పెద్ద గిన్నెలో వేసి దానిలో నీళ్లు పోసి.. 7-8 నిమిషాలు ఉడకబెట్టండి. మరిగిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయండి.. అనంతరం ఒక కప్పులోకి వడకట్టి, నిమ్మరసం వేసుకుని తాగండి.. ఇంకా.. వేడిగా ఉన్నప్పుడు కూడా డీటాక్స్ నీటిని టీ లాగా నెమ్మదిగా తాగవచ్చు.


# కప్పువాము నీరుతో ఆ సమస్యలకు చెక్..




ఉదయాన్నే ఖాళీ కడుపుతో వాము నీటిని తీసుకోవడం వల్ల బరువు తగ్గడం, జీర్ణ సమస్యలైన గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, కీళ్ల నొప్పులు, కొలెస్ట్రాల్, పీరియడ్స్ నొప్పి వంటి అనేక అనారోగ్య సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. ప్రస్తుత ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చాలామంది అధిక బరువు, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలకు పరిష్కారంగా అనేక వ్యాయామాలు ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించని వారికి.. వాము నీరు ఒక సహజసిద్ధమైన, ప్రభావవంతమైన పరిష్కారం. డయాబెటిస్, అధిక లేదా తక్కువ రక్తపోటు, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి వంటి అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందడానికి వాము నీరు ఎంతగానో సహాయపడుతుంది. మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడానికి వాము ఒక అద్భుతమైన ఔషధం. ఆయుర్వేద మూల గ్రంథమైన అష్టాంగ హృదయంలో మహర్షి వాగ్భటాచార్య వామును వాత, పిత్త, కఫ నాశకారిణిగా వర్ణించారు. అంటే, కడుపులో ఏర్పడే గ్యాస్ (వాతం), ఎసిడిటీ (పిత్తం), శ్లేష్మం (కఫం) వంటి సమస్యలను ఇది నివారిస్తుంది. వాత దోషం వల్ల వచ్చే కీళ్ల నొప్పులు, శరీర నొప్పులు, గుండెలో నొప్పి వంటి సమస్యలకు వాము నీరు పరిష్కారం చూపుతుంది. వాములో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, ఐరన్, నికోటిన్ ఆసిడ్, కార్బోహైడ్రేట్లు, డైటరీ ఫైబర్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. వాము నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. కడుపు నొప్పి, గ్యాస్, మలబద్ధకం, ఎసిడిటీ వంటి సమస్యల నుండి తక్షణ ఉపశమనం లభిస్తుంది. మలబద్ధకం కారణంగా వచ్చే పైల్స్ వంటి సమస్యల నివారణకు కూడా ఇది చాలా ఉపయోగపడుతుంది.

వాము నీటిని తయారుచేసే విధానం: రాత్రి పడుకునే ముందు ఒక గ్లాసు నీటిలో అర టీస్పూన్ వామును వేసి నానబెట్టాలి. ఉదయాన్నే వాము పూర్తిగా నానిపోయి, నీరు రంగు మారుతుంది. ఈ నీటిని నేరుగా లేదా గోరువెచ్చగా చేసుకుని తాగవచ్చు. బరువు తగ్గాలనుకునే వారు గోరువెచ్చగా తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. మరొక పద్ధతిలో, వామును నీటిలో వేసి బాగా మరిగించి, ఆ నీటిని చల్లార్చి తాగవచ్చు. ఈ పద్ధతి ముఖ్యంగా పీరియడ్స్ నొప్పి, గొంతు నొప్పి వంటి వాటికి ఉపశమనం కలిగిస్తుంది. వాము నీరు శరీర మెటబాలిజంను పెంచుతుంది. ఆకలి లేని వారికి ఆకలిని కలిగిస్తుంది. దీర్ఘకాలంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు, ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవాలనుకునే వారికి వాము నీరు ఒక అద్భుతమైన సహజ చికిత్స.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే ఈ నీటిని తాగడం మరిన్ని ప్రయోజనాలు చేకూరుతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# పవర్‌ఫుల్ ఎనర్జీ కావాలంటే..






మన శరీరానికి పండ్లు ప్రకృతి ప్రసాదించిన వరాలు. ముఖ్యంగా రాత్రంతా ఖాళీ కడుపుతో ఉన్న శరీరానికి ఉదయాన్నే పండ్లు అందిస్తే ఆ రోజంతా ఉత్సాహంగా ఉంటుంది. అయితే అల్పాహారంలో జామపండు తీసుకోవాలా లేక అరటిపండు తీసుకోవాలా అన్నది చాలా మందిని వేధించే ప్రశ్న. జామపండు: జామపండును పోషకాల పవర్‌హౌస్ అని అంటారు. ఇందులో ఉండే విటమిన్ సి పరిమాణం నారింజ పండు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. కేవలం 100 గ్రాముల జామలో 228 మి.గ్రా విటమిన్ సి లభిస్తుంది. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా సీజనల్ వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. జామపండులో తక్కువ కేలరీలు, అధిక పీచు పదార్థం ఉండటం వల్ల, బరువు తగ్గాలనుకునే వారికి, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలతో బాధపడేవారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. దీనిలోని తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అరటిపండు: అరటిపండు తక్షణ శక్తిని ఇచ్చే ఎనర్జీ బాంబ్ లాంటిది. ఉదయాన్నే వ్యాయామం లేదా జిమ్ చేసేవారికి ఇది దివ్యౌషధంలా పనిచేస్తుంది. అరటిపండులో ఉండే సహజ చక్కెరలు, కార్బోహైడ్రేట్లు శరీరానికి వేగంగా శక్తిని అందిస్తాయి. ఇందులో పుష్కలంగా ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాదు ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తూ.. రోజంతా మన మూడ్‌ని ఉత్సాహంగా, ఒత్తిడి లేకుండా ఉంచడానికి దోహదపడుతుంది. ఏది ఎంచుకోవాలి? ఈ రెండింటిలో ఏది ఎంచుకోవాలి అంటే అది పూర్తిగా మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ మీరు షుగర్ లేదా బరువు తగ్గడం వంటి అంశాలపై దృష్టి పెట్టినట్లయితే జామపండు ఉత్తమమైనది. అలా కాకుండా రోజంతా శారీరక శ్రమ చేసేవారు లేదా తక్షణమే అలసట నుండి ఉపశమనం పొందాలనుకునే వారు అరటిపండును ఎంచుకోవడం మంచిది. వాస్తవానికి శరీరానికి అన్ని రకాల పోషకాలు అందాలంటే ఒకరోజు జామ, మరొకరోజు అరటిపండు మార్చి మార్చి తీసుకోవడం అత్యుత్తమమైన పద్ధతి. ఉదయం ఖాళీ కడుపుతో పండ్లు తీసుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. పండ్లు మరీ పుల్లగా లేకుండా చూసుకోవాలి, లేదంటే ఎసిడిటీ సమస్య వచ్చే అవకాశం ఉంది. అలాగే డయాబెటిస్ ఉన్నవారు అరటిపండు తీసుకునేటప్పుడు పోషకాహార నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. మీ జీవనశైలికి, శరీర తత్వానికి తగ్గట్టుగా సరైన పండును ఎంచుకుని మీ రోజును ఆరోగ్యంగా ప్రారంభించండి.

# పార్లమెంటులో తెలంగాణకు అవమానం

## టీడీపీ ఎంపీ కించపరచలేదని క్లారిటీ

**న్యూఢిల్లీ :** ఇటీవల పార్లమెంటులో ఏపీ టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు తెలంగాణను అవమానించేలా ఉన్నాయంటూ.. తెలంగాణ రాజకీయ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంపై మాట్లాడుతూ బ్లాక్ డే అంటూ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ వ్యవహారం కాస్తా తీవ్ర దుమారానికి కారణం కావడంతో.. ఆయన స్పందించారు. తాను తెలంగాణను అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే?ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి ఆంధ్రప్రదేశ్, తెలంగాణగా ఏర్పడి 12 ఏళ్లు పూర్తి అయింది. ఈ సందర్భంగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడిన టీడీపీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య తీవ్ర వివాదానికి కారణం అయ్యాయి. లోక్సభలో జరిగిన చర్చలో పాల్గొన్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు.. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంపై మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఈ క్రమంలోనే 2014 ఫిబ్రవరి 14వ తేదీని బ్లాక్ డేగా ఎంపీ లావు అభివర్ణించడంపై.. బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. అయితే తన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీయడంతో ఎట్టకేలకు ఆయన స్పందించారు.పార్లమెంటులో ఆంధ్రప్రదేశ్ ఎంపీలు చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా స్పందించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్.. ఏపీ ఎంపీలు తెలంగాణపై ఏడుపు ఆపాలని హెచ్చరించారు. రాష్ట్రం విడిపోయి 12 ఏళ్లు గడుస్తున్నా తెలంగాణపై ఏపీ నేతలు విషం చిమ్మడం మాత్రం ఆపడం లేదని విమర్శించారు. తెలంగాణ అస్తిత్వాన్ని లోక్సభ వేదికగా కించపరిచేలా ఎంపీ లావు మాట్లాడారని దాసోజు శ్రవణ్ మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందడానికి ఏం కావాలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అడిగే తెలివి లేక.. తెలంగాణపై పడి ఏడవడం



వారికి అలవాటుగా మారిపోయిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అనవసరంగా తెలంగాణ జోలికి వచ్చి తమ ప్రజలను అవమానించినా.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించ పరిచే విధంగా మాట్లాడితే మాత్రం తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.ఇక తెలంగాణపై తాను చేసిన వ్యాఖ్యలు ఇంతటి వివాదానికి కారణం కావడంతో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు క్లారిటీ ఇచ్చారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఎంపీ లావు.. తాను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించలేదని తేల్చి చెప్పారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని కించపరిచేలా కూడా ఏం మాటలు మాట్లాడలేదని వివరణ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లు ఆమోదం పొందే సమయంలో అప్పటి లోక్సభ స్పీకర్గా ఉన్న మీరా కుమార్ తీరుపై మాత్రమే తాను మాట్లాడినట్లు చెప్పారు. ఆ సమయంలో లోక్సభ స్పీకర్ మీరా కుమార్ రూల్స్ అతిక్రమించేలా వ్యవహరించారని మాత్రమే తాను పేర్కొన్నట్లు క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో తాను చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి.. మళ్లీ తెలంగాణ, ఏపీ సెంటిమెంట్ను రాజేయవద్దని బీఆర్ఎస్ నేతలకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సూచించారు.

# డంపింగ్ యార్డును పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**కరీంనగర్ :** డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయిన మంత్రి పొన్నం ప్రభాకర్.కరీంనగర్ పట్టణ ప్రజల ఇబ్బందులు పడుతున్న దృశ్య చొప్పదండి సభలో కరీంనగర్ డంపింగ్ యార్డు తరలిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కరీంనగర్ డంపింగ్ యార్డు శాశ్వతంగా తరలించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డంపింగ్ యార్డు ద్వారా ఆ ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్వయంగా అక్కడకి వెళ్లి పర్యటించి తెలియజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కమిషనర్ ప్రఫుల్ దేశాయి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్పొరేటర్ అంజన్ కుమార్, పలువురు కార్పొరేటర్లు,ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.పెద్ద నగరాల్లో చెత్త సేకరణ వ్యర్థాల తరలింపు సమస్యగా మారింది.గతంలో కేంద్ర మంత్రి కట్టర్ కరీంనగర్ కి వచ్చినప్పుడు కరీంనగర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉన్నటువంటి అనారోగ్యాలకు కారణం అవుతున్న డంపింగ్ యార్డ్ తరలించాలని విజ్ఞప్తి చేశాం.ఇటీవల ముఖ్యమంత్రి చొప్పదండి వచ్చినప్పుడు కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్య స్థానిక జిల్లా నేతలము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సభా వేదిక మీద నుండి కరీంనగర్ ప్రజలను ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న డంపింగ్ యార్డ్ తరలిస్తామని హామీ ఇచ్చారు.కరీంనగర్ నుండి తరలించిన డంపింగ్ యార్డ్ వరంగల్ కరీంనగర్ మధ్యలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.డంపింగ్ యార్డ్ మేనేజ్మెంట్ విషయంలో ఇబ్బందులు లేకుండా రెండు నగరాల మధ్య ఎవరికి ఇబ్బందులు లేకుండా ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం.



శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం కమిషనర్ కార్పొరేటర్లు కలిసి డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది.కరీంనగర్ స్మార్ట్ సిటీ లో వెస్ట్ మేనేజ్మెంట్ కి సంబంధించి సరైన చర్యలు తీసుకోలేక పోయారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పక్షాన డంపింగ్ యార్డ్ ను పరిశీలించడం జరిగింది.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపులో డైలీ వచ్చే వెస్ట్ మేనేజ్మెంట్. ఇప్పటికే స్టోర్ అయిన వేస్ట్ మేనేజ్మెంట్ ఎలా తరలించాలని దానిపై ఒక విధానాన్ని తీసుకుంటాం.ఒక స్వచ్ఛంద సంస్థ చెత్త తరలించడానికి ముందుకు వస్తున్నారుముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ప్రజాప్రతినిధులను అధికారుల బాధ్యత తీసుకున్నాం. డంపింగ్ యార్డ్ వల్ల కరీంనగర్ ప్రజల శ్వాసకోస ఇబ్బందులతో పాటు, అనేక వ్యాధులు సంభవిస్తున్నాయి40 సంవత్సరాలుగా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ ను ఇప్పటికిప్పుడు తరలించేందుకు ఒక రోజులో అయ్యేది కాదు, సంవత్సరంలోపు పూర్తి స్థాయిలో తరలిస్తాం.రాజకీయాలకతీతంగా అధికారంలో ఉన్న పార్టీ ప్రజా ప్రతినిధులుగా ముఖ్యమంత్రి హామీ మేరకు డంపింగ్ యార్డ్ తరలింపుకు చొరవ తీసుకుంటాండంపింగ్ యార్డ్ తరలించే ప్రక్రియ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుంది.

## ఈనెల 22 న ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని

# ప్రారంభించనున్నసీఎం రేవంత్ రెడ్డి

**హుస్నాబాద్ :** ఆయిల్ ఫాం ఫ్యాక్టరీని ఈనెల 22 న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారుహుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ యాంత్రికీకరణ పథకంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలకు చెందిన 38 మంది రైతులకు 53 లక్షల 80 వేల రూపాయల విలువైన 36 రోటోవేటర్లు,2 స్ట్రాబెలర్స్ గడ్డిని కట్టకట్టే యంత్రాలు, వ్యవసాయ పరికరాలను 50% సబ్సిడీతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. రైతులకు శ్రమను తగ్గించి అధిక దిగుబడులను సాధించేందుకు అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా వ్యవసాయ పనిముట్లను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈనెల 22 న నంగునూరు మండలం నర్మెట్టలో నూతనగా నిర్మించిన ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ సందర్భంగా మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహించి వ్యవసాయ పనిముట్లను ప్రదర్శించడం జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. రెండు, మూడు రోజుల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి సీఎం పర్యటన కోసం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పరిశీలిస్తామని




తెలిపారు. వ్యవసాయంలో క్షేత్రస్థాయిలో అధికంగా ఉపయోగపడే చిన్నచిన్న పరికరాలను గతంలో రైతులకు అందించలేదని ఇప్పుడు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎస్సీ,ఎస్టీ కాంపోనెంట్ కింద ఇంకా వ్యవసాయ పరికరాలను అందించేందుకు వీలుందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు రైతులను యాత్రికరణలో భాగంగా వ్యవసాయ పరికరాలను తీసుకునేందుకు ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, ఆత్మ కమిటీ చైర్మన్ ఐలయ్య, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్, వ్యవసాయ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగమట్ల బాధితులకు అక్కడే ఇళ్లు

**ఖమ్మం :** ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ బాధితులకు రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. కూల్చిన చోటే బాధితులకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటికే అర్హులైన బాధితులను గుర్తించిన అధికారులు నేడు పట్టాలు పంపిణీ చేయనున్నారు. మె?త్తం 412 మంది బాధితులకు పట్టాలు ఇవ్వనున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం శివారు వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం హాట్ టాఫిక్గా మారిన సంగతి తెలిసిందే. అక్కడ కొందరు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా.. అవి ప్రభుత్వ భూములని పేర్కొంటూ పది రోజుల క్రితం రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. దీంతో వందల కుటుంబాలు నిరాశ్రయులుగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో అర్హులైన కుటుంబాలకు అందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఆ హామీ మేరకు కూల్చిన చోటే బాధితులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది.ఇళ్లు నేలమట్టం చేసిన ప్రాంతాన్ని చదును చేసే పనులను మంగళవారం ప్రారంభించింది. కొద్దిరోజులుగా రెవెన్యూ అధికారులు జరిపిన సామాజిక, ఆర్థిక సర్వే ఆధారంగా అర్హులైన బాధితులను గుర్తించింది. వారికి ఇంటి స్థలంతోపాటు ఇందిరమ్మ ఇళ్లను బుధవారం మంజూరు చేయనుంది. ఈ మేరకు నేడు ఖమ్మం కలెక్టరేట్లో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఖమ్మం నగర సమీపంలోని వెలుగుమట్ల రెవెన్యూ పరిధి వినోబాభావే నగర్లోని భూదాన్ భూమిలో మె?త్తం 742 కుటుంబాలకు చెందిన ఇళ్లను ఫిబ్రవరి 24న అధికారులు జేసీబీలతో నేలమట్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా భూదాన్ భూమిని ఆక్రమించారని.. హైకోర్టు, సీసీఎల్ఏ ఆదేశాల మేరకు వాటిని తొలగించినట్లు రెవెన్యూ అధికారులు ప్రకటించారు. దీంతో ఇళ్లు కోల్పోయిన బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. 134కు పైగా కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారు అంబేడ్కర్, టీటీడీసీ భవనాల్లోనే తాత్కాలికంగా తలదాచుకుంటున్నాయి.బాధితులకు న్యాయం చేయాలంటూ ప్రతిపక్ష పార్టీల నేతలు, ప్రజాసంఘాలు ఆందోళనకు దిగాయి. దీంతో ఈ ఇష్యూ రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో ఇళ్లు కోల్పోయిన బాధితుల్లో అర్హులను గుర్తించటానికి రెవెన్యూ అధికారులు కూల్చివేత చిత్రాలు, ఆధార్, రేషన్కార్డుల ఆధారంగా వారి అడ్రస్లు సేకరించారు. ఫీల్డ్ సర్వేలో మొత్తం 412 కుటుంబాలు అర్హులుగా గుర్తించారు. ఈ మేరకు వారికి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ చేయనుండగా.. ఇప్పటికే టోకెన్లు పంపిణీ చేశారు. నేడు బాధితులకు పట్టాలు పంపిణీ చేయనున్నారు.

## పశ్చిమాసియా యుద్ధంపై మోదీ కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం :** ఎన్నికల ప్రచారంలో భాగంగా కేరళలోని ఎర్నాకుళంలో పర్యటించిన ప్రధాని మోదీ పశ్చిమాసియా యుద్ధంపై మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందన్నారు. భారతీయులు అక్కడ చిక్కుకోవాలని కాంగ్రెస్ కాంక్షిస్తోందని.. కాంగ్రెస్ యువరాజు బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు.కేరళ ఎర్నాకుళం సభలో కాంగ్రెస్పై నిప్పులు చెరిగారు ప్రధాని మోదీ. పశ్చిమాసియా యుద్ధంపై మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధంతో లక్షలాదిమంది భారతీయులు చిక్కుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్లను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటునట్టు తెలిపారు. భారతీయులు అక్కడ చిక్కుకోవాలని కాంగ్రెస్ కాంక్షిస్తోందని తీవ్ర ఆరోపణలు చేశారు మోదీ. యుద్ధం పేరుతో తనను తిట్టడమే పనిగా కాంగ్రెస్ నేతలు పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధాన్ని కూడా కాంగ్రెస్ తన స్వార్థ రాజకీయాలకు ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు .గల్ఫ్ యుద్ధం అందరికి మరో గుణపాఠం నేర్పిందన్నారు ప్రధాని మోదీ. ఇంధన రంగంలో ఆత్మనిర్భరతకు కృషి చేస్తుందన్నారు. బీజేపీకి అవకాశం ఇస్తే కేరళను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని మోదీ భరోసా ఇచ్చారు. ఈ క్రమంలోనే రాహుల్గాంధీపై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. దేశ యువతపై రాహుల్గాంధీకి ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. కేరళ యువత డ్రోన్లను తయారు చేస్తున్న విషయంపై రాహుల్గాంధీకి ఇప్పటికి కూడా అవగాహన లేదన్నారు. భారత అభివృద్ధిని చూసి కాంగ్రెస్ యువరాజు తట్టుకోలేకపోతున్నారని మిర్శించారు.

## బాలిక పై అఘాయిత్యం

**మెదక్ :** రాను రాను సమాజంలో మానవత్వం మంటగలిసిపోతుంది. ఆడుకుందామని నమ్మించి పిలిచిన ఓ కామాంధుడు.. తొమ్మిదేళ్ల బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ దారుణ ఘటన మెదక్ జిల్లా శివంపేట మండలంలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తంచేసిన గ్రామస్థులు.. ఇలాంటి నిచుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల ప్రకారం.. శివంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సర్కస్ చూడటానికి వెళ్తున్న తొమ్మిదేళ్ల బాలికను.. అదే గ్రామానికి చెందిన 20 ఏళ్ల చేగురి ఆంజనేయులు అడ్డగించాడు. పక్కింటి వాడే కదా అని ఆ చిన్నారి ఆగింది. దీంతో ఆమెతో మాటలను కలిపిన ఆంజనేయులు.. ఇద్దరం కలిసి దాగుడుమూతలు ఆడుకుందామని మభ్యపెట్టి ఆ బాలికను తన అమ్మమ్మ ఇంటి వైపు తీసుకెళ్లాడు. ఇలా ఆమెను ఎవరూ లేని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అనంతరం బాలికపై అత్యాచారయత్నం చేశాడు.. ఒంటిమీద ఉన్న దుస్తులు విప్పేందుకు ప్రయత్నించడంతో భయాందోళనకు గురైన ఆ చిన్నారి గట్టిగా కేకలు వేసింది. బాలిక అరుపులు విన్న స్థానికులు ఒక్కసారిగా అక్కడికి చేరుకోవడంతో.. నిందితుడు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించాడు.వెంటనే.. అప్రమత్తమైన గ్రామస్థులు వెంటాడి ఆంజనేయులును పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.. సమాచారం అందుకున్న శివంపేట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు నిందితుడు ఆంజనేయులుపై ఖూఅూా (పోక్సో) చట్టం కింద కేసు నమోదు చేశారు.నిందితుడిని కోర్టులో హాజరుపరిచి, సంగారెడ్డి జైలుకు తరలించనున్నట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి వెల్లడించారు. చిన్నారుల పట్ల ఇలాంటి అకృత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.. ఇలా పలుచోట్ల వరుసగా జరుగుతున్న ఘటనలు పసిపిల్లల భద్రతపై ఆందోళన కలిగిస్తున్నాయి. మరో వైపు ఈ నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## గులాబీ పార్టీతోనే మేము

**హైదరాబాద్ :** తెలంగాణలో సంచలనం రేపిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఎట్టకేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయంతో ఒక కొలిక్కి వచ్చింది. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారి కాంగ్రెస్లో చేరినట్లు ఆరోపణలు రాగా.. సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ జరిపిన తెలంగాణ అసెంబ్లీ స్పీకర్.. ఇప్పటికే 8 మంది ఎమ్మెల్యేలకు ఊరట కల్పించారు. తాజాగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి , దానం నాగేందర్ల ఫిరాయింపు ఆరోపణలపై విచారణ జరిపిన గడ్డం ప్రసాద్ కుమార్.. వారికి కూడా క్లీన్చిట్ ఇవ్వడంతో.. గత కొన్ని నెలలుగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. అయితే స్పీకర్ తీసుకున్న నిర్ణయం పట్ల ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు సంబంధించిన పార్టీ ఫిరాయింపులపై విచారణ జరిపిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. ఇవాళ సంచలన తీర్పును ఇచ్చారు. ఈ సందర్భంగా స్పీకర్ తీర్పును స్వాగతించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొంతమంది తమ లాంటి ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేసిన పిటిషన్ చట్టబద్ధం కాదని వెల్లడించారు. ఈ వ్యవహారంలో స్పీకర్ క్లీన్చిట్ ఇచ్చిన తర్వాత కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు తెలిపారు.తనకు బీఆర్ఎస్ పార్టీ ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని కడియం శ్రీహరి తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఎన్నడు ప్రజల ముందుకు వచ్చి పార్టీ ఫిరాయింపులపై మాట్లాడలేదని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. తాము అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. తాము బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నామని స్పష్టం చేసిన కడియం.. కానీ ఆ పార్టీ నాయకత్వానికి మాత్రం దూరంగా ఉన్నట్లు క్లారిటీ ఇచ్చారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇతర పార్టీల నుంచి ఎమ్మెల్యేలను తమ పార్టీలో చేర్చుకున్నారని కడియం గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన పార్టీ ఫిరాయింపు ఆరోపణలపై ఈనెల 12వ తేదీలోపు ఏదో ఒక నిర్ణయం తీసుకుని తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్కు ఆదేశాలు ఇవ్వగా.. ఆ గడువు ముగుస్తున్న వేళ వారికి క్లీన్చిట్ ఇచ్చారు. దీంతో తెలంగాణలో ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తారని.. పలు స్థానాల్లో ఉప ఎన్నికలు వస్తాయంటూ గత కొన్ని నెలలుగా బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న వ్యాఖ్యలకు చెక్ పడినట్లయింది.

## బిజినెస్

### ఎల్ఐసికి రూ.70,000 కోట్ల భారీ నష్టం!




అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై సాగిస్తోన్న మారణకాండ భారత స్టాక్ మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ ప్రభావం దిగ్గజ బీమా సంస్థ ఎల్ఐసికి గొడ్డలిపెట్టులా మారింది. ఆ సంస్థ పెట్టుబడులు వేల కోట్లలో ఆవిరైపోతున్నాయి. కేవలం పది రోజుల్లోనే ఎల్ఐసి తన స్టాక్ పోర్ట్‌ఫోలియోలో రూ.70,105 కోట్ల సంపదను కోల్పోయింది. ఫిబ్రవరి 27న రూ.14.88 లక్షల కోట్లుగా ఉన్న ఉన్న ఎల్ఐసి పెట్టుబడుల విలువ.. మార్చి 9 నాటికి 4.7 శాతం తగ్గి రూ.14.17 లక్షల కోట్లకు పరిమితమయ్యింది. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగానికి చెందిన ఎస్‌బిఐ, ఐసిఐసిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకుల షేర్లు పతనం కావడంతో ఎల్ఐసికి సుమారు రూ.15,293 కోట్ల నష్టం వాటిల్లింది. అదే విధంగా ప్రముఖ నిర్మాణ సంస్థ లార్సెన్ అండ్ టర్బో షేర్ల పతనం వల్ల మరో రూ.7,609 కోట్ల సంపద ఆవిరయ్యింది.

### ఇరాన్‌పై యుద్ధంతో ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటికలు



ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్తంగా చేస్తున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థకు ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ఇరాన్ చమురే క్షేత్రాలు లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులతో సోమవారం అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. బ్యారెల్ ధర 110 డాలర్లు దాటడం అంతర్జాతీయంగా కలకలం రేపింది. దాడులు ఇదే మాదిరి కొనసాగితే బ్యారెల్ ధర 200 డాలర్లు కూడా దాటే అవకాశం ఉందని ఇరాన్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. నాలుగు రోజుల క్రితం 70 డాలర్లుగా ఉన్న చమురు ధర ఈ స్థాయికి ఎగబాకడంతో 1973 నాటి సంక్షోభాన్ని పరిశీలకులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో దాదాపుగా 300శాతం ధరలు పెరిగాయి. అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్న నేపథ్యంలో దేశంలో చాలినంత చమురు నిల్వలున్నాయని, సామాన్యులపై భారం పడకుండా చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు పెంచిన నేపథ్యంలో ఇతర పెట్రో ఉత్పత్తుల ధరలు కూడా ఎప్పుడైనా పెరిగే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు యుద్ధ భయాలు, చమురు ధరల ప్రభావంతో సోమవారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ ఇంట్రాడేలో 2,496 పాయింట్లు పతనం కాగా.. తుదకు 1,352.74 పాయింట్ల నష్టంతో 77,566.16కు క్షీణించింది. నిఫ్టీ 422.40 పాయింట్లు కోల్పోయి 24,028.05 వద్ద నిలిచింది. ఒక్క పూటలోనే ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.13 లక్షల కోట్లు హరించుకుపోయింది. వరుస నష్టాలతో రిటైల్ మదుపర్లు బెంబేలెత్తుతున్నారు.

# చైనా పెట్టుబడులకు తలుపులు తెరిచిన కేంద్రం




భారతదేశ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విధానంలో కేంద్ర ప్రభుత్వం ఓ వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో మంగళవారం జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో, భారత్‌తో భూసరిహద్దును పంచుకునే దేశాల నుండి వచ్చే పెట్టుబడుల నిబంధనలను సరళతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2020లో గాల్వాన్ లోయ ఉద్రిక్తతల తర్వాత, భారతీయ కంపెనీలను విదేశీ శక్తులను ముఖ్యంగా చైనాను నిరోధించడానికి 'ప్రెస్ నోట్ 3' (ఖఔ3) నిబంధనను తీసుకువచ్చారు. దీని ప్రకారం చైనా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి పొరుగు దేశాల నుండి వచ్చే ప్రతి పైసా పెట్టుబడికి ప్రభుత్వ ముందస్తు అనుమతి తప్పనిసరి చేశారు. అయితే, తాజా సవరణతో ఈ కఠినమైన ఆంక్షలను సడలిస్తూ, కొన్ని రకాల పెట్టుబడులను, ముఖ్యంగా తక్కువ మొత్తంలో ఉండే పెట్టుబడులను 'ఆటోమేటిక్ రూట్' ద్వారా అనుమతించాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ఇకపై కొన్ని నిర్దేశిత రంగాలలో, అలాగే పరిమితులకు లోబడి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వ అనుమతి కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనుక దేశ ఆర్థిక, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం భారత్, చైనా మధ్య వాణిజ్య లోటు (ఒతీజీటవ ఆవటతిఇతిబి) సుమారు 99 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద సవాలుగా మారింది. కేవలం చైనా నుండి వస్తువులను దిగుమతి చేసుకోవడం కంటే, ఆ దేశ కంపెనీలే భారత్‌లోకి వచ్చి పెట్టుబడులు పెట్టి, ఇక్కడే తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసేలా ప్రోత్సహించడం ద్వారా ఈ లోటును తగ్గించవచ్చని కేంద్రం భావిస్తోంది. దీనివల్ల దేశీయంగా భారీ ఎత్తున ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, గ్లోబల్ సప్లై చైన్‌లో భారత్ తన పట్టును బలపరుచుకోవడానికి వీలవుతుంది.

# రష్యా చమురు చెల్లింపులకు ఎస్‌బీఐ దూరం!




రష్యా నుంచి మన దేశీయ సంస్థలు చమురు దిగుమతి చేసుకోవడానికి అమెరికా 30 రోజుల పాటు మినహాయింపు ఇచ్చినా కూడా.. వాటికి సంబంధించిన చెల్లింపులను ప్రాసెస్ చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నిరాకరిస్తోందని సమాచారం. మినహాయింపు కాలవ్యవధిపై అనిశ్చితి నెలకొనడమే ఇందుకు కారణమని సంబంధిత వర్గాలు తెలిపినట్లు వార్తాసంస్థ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ప్రపంచ దేశాల్లో కూడా ప్రాజెక్టులకు ఎస్‌బీఐ భారీ స్థాయిలో రుణాలు అందచేసింది. అమెరికా ఆంక్షలున్న చమురు సంబంధిత లావాదేవీల్లో పాలుపంచుకుంటే, రిస్క్ పెరగడంతో పాటు బ్యాంక్ ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందన్నది ఎస్‌బీఐ భావనగా తెలుస్తోంది. ఈ వార్తలపై స్పందించేందుకు ఎస్‌బీఐ నిరాకరించింది. గత అక్టోబరులో రష్యాలోని రెండు అతిపెద్ద ముడిచమురు ఉత్పత్తి సంస్థలపై అమెరికా ఆంక్షలు విధించినప్పటి నుంచి, ఆ దేశం నుంచి చేసుకునే చమురు దిగుమతులకు సంబంధించిన ఎటువంటి ఆర్థిక లావాదేవీలను ఎస్‌బీఐ ప్రోత్సహించడం లేదు. ఇప్పుడు అమెరికా ఆంక్షలు సడలించినా కూడా, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లకు మద్దతుగా ఉన్న ఆర్థిక మార్గాలను పునరుద్ధరించడంలో ఎస్‌బీఐ ఆసక్తి కనబరచడం లేదు. గతేడాది చివర్లో రష్యా నుంచి చమురు కొనుగోళ్లకు కొన్ని భారత బ్యాంకులు ఆర్థిక సాయం చేయడానికి సిద్ధమైనట్లు సమాచారం. లావాదేవీలు బ్లాక్ లిస్ట్‌లో లేకుండా, నిబంధనలకు లోబడి ఉన్నంత వరకు.. వాటిని పరిశీలిస్తామని ఆ బ్యాంకులు తెలిపాయి.

# ఆటగాళ్ల భద్రతే ముఖ్యం..

## విండీస్, దక్షిణాఫ్రికా క్రికెటర్ల అంశంపై ఐసీసీ ప్రకటన



**దుబాయ్:** టీ20 వరల్డ్‌కప్‌లో పాల్గొని ఇరాన్ వార్ వల్ల కొన్ని విదేశీ జట్లు ఇండియాలోనే చిక్కుకున్నాయి. దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు ఇంకా ఇంటికి వెళ్లలేకపోతున్నారు. అయితే ఈ అంశంపై ఇవాళ అంతర్జాతీయ క్రికెట్ మండలి(×జజ) కీలక ప్రకటన చేసింది. విండీస్, సఫారీ క్రికెటర్ల ఆవేశాన్ని అర్థం చేసుకున్నట్లు చెప్పింది. ఆ దేశ ఆటగాళ్లకు ఐసీసీ తన సంఘీభావాన్ని ప్రకటించింది. కానీ భద్రతను దృష్టిలో పెట్టుకుని క్రికెటర్లకు ఏర్పాట్లు చేసినట్లు ఐసీసీ పేర్కొన్నది. టీ20 వరల్డ్‌కప్‌లో సూపర్ 8 స్టేజ్ వరకు వెస్టిండీస్ ఆడింది, ఇక సెమీస్ వరకు దక్షిణాఫ్రికా ఆడిన విషయం తెలిసిందే. కానీ ఇరాన్ సంక్షోభం వల్ల విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో విండీస్, దక్షిణాఫ్రికా క్రికెటర్లు కొందరు ఇండియాలోనే ఉండిపోయారు. అయితే బుధవారం రాత్రి వరకు దక్షిణాఫ్రికా క్రికెటర్లు తమ స్వదేశానికి వెళ్లే ఏర్పాటు చేసినట్లు ఐసీసీ తెలిపింది. మరో 36 గంటల్లో దక్షిణాఫ్రికా క్రికెటర్లు పయనం గురించి ఏర్పాట్లు చేసినట్లు ఐసీసీ పేర్కొన్నది. ఇక విండీస్‌కు చెందిన 9 మంది ఆటగాళ్లు ఇప్పటికే వెళ్లిపోయారు. మరో 16 మంది క్రికెటర్ల ప్రయాణం కోసం కమర్షియల్ ఫ్లయిట్స్‌ను బుక్ చేసినట్లు ఐసీసీ తన ప్రకటనలో పేర్కొన్నది. వెండీస్ , దక్షిణాఫ్రికా తమ చివరి మ్యాచ్‌లను కోల్‌కతాలో ఆడాయి. అయితే అక్కడ నుంచి ఛార్టర్ ఫ్లయిట్ రద్దు కావడంతో ఐసీసీ కొత్తగా కమర్షియల్ ఫ్లయిట్లను బుక్ చేసింది. సహకరించిన ప్లేయర్లు, మేనేజ్మెంట్, బోర్డులకు ఐసీసీ థ్యాంక్స్ చెప్పింది. కష్ట సమయంలో చాలా ఓపికగా ఉన్నట్లు పేర్కొన్నది. ఆయా క్రికెట్ మేనేజ్మెంట్లతో తమ బృందం నిత్యం టచ్‌లోనే ఉన్నట్లు ఐసీసీ తన ప్రకటనలో చెప్పింది

### తీరు మార్చుకోని పాకిస్తాన్.. పసికూన చేతిలో!



టీ20 ప్రపంచకప్ 2026 తర్వాత తొలి అంతర్జాతీయ మ్యాచ్‌లో పాకిస్తాన్ బొక్కబోర్లా పడింది. పసికూన బంగ్లాదేశ్‌తో జరుగుతున్న వన్డే మ్యాచ్‌లో ఘోరంగా విఫలమైంది. మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న పాక్.. ఇవాళ (మార్చి 11) ఢాకా వేదికగా తొలి మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్ 30.4 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. పేసర్లు నహిద్ రాణా (7-0-24-5), ముస్తాఫిజుర్ రహ్మాన్ (4.4-0-18-1), తస్కిన్ అహ్మద్ (7-029-1), స్పిన్నర్ మెహిది హసన్ మిరాజ్ (10-0-29-3) ధాటికి పాక్ బ్యాటింగ్ ఆర్డర్ విలవిలలాడిపోయింది. పాక్ ఇన్నింగ్స్‌లో ఎనిమిదో నంబర్ ఆటగాడు ఫహీమ్ అష్రాఫ్ చేసిన 37 పరుగులే అత్యధికం. తాజాగా ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో రెండు సెంచరీలతో చెలరేగిన సాహిబ్‌జాదా ఫర్హాన్ 27 పరుగులతో పర్వాలేదనిపించాడు. పాక్ ఇన్నింగ్స్‌లో ఫహీమ్, ఫర్హాన్ కాక మాజ్ సదాకత్ (18), మొహమ్మద్ రిజ్వాన్ (10) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. వీరు కూడా 20 పరుగుల మార్కును దాటలేకపోయారు. మిగతా పాక్ ప్లేయర్లలో హమిల్ హుసేన్ 4, సల్మాన్ అఘా 5, హుసేన్ తలాత్ 4, షాహీన్ అఫ్రిది 4 పరుగులు చేశారు. అబ్దుల్ సమద్, మొహమ్మద్ వసీం? జూనియర్ డకౌటయ్యారు. బంగ్లాదేశ్ టీ20 ప్రపంచకప్ నుంచి వైదొలిగిన తర్వాత ఆడుతున్న తొలి మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్‌లో బంగ్లా బౌలర్లు అద్భుతంగా రాణించారు. ప్రపంచకప్ నుంచి వైదొలిగే విషయంలో బంగ్లాదేశ్‌కు అండగా ఉండినట్లు నటించి, చివరి నిమిషంలో హ్యాండిచ్చిన పాక్‌కు కూడా ప్రపంచకప్ తర్వాత ఇదే తొలి మ్యాచ్. పాక్ ప్రపంచకప్‌లో సూపర్-8 దశలోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌కు పాక్ సీనియర్ ఆటగాడు బాబర్ ఆజమ్ లేకుండా బరిలోకి దిగింది. పాక్ జట్టుకు షాహీన్ అఫ్రిది నాయకత్వం వహిస్తున్నాడు. జట్టు మారినా, ప్లేస్ మారినా పాక్ ఆటతీరులో మాత్రం ఏ మార్పు లేదు. ప్రపంచకప్‌తో పోలిస్తే ఇంకా దారుణమైన ప్రదర్శన చేసింది. ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన సీనియర్ ఆటగాడు మొహమ్మద్ రిజ్వాన్ వైఫల్యాల పరంపరను కొనసాగించాడు. టీ20 జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా ప్రభావం చూపలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో పాక్ గట్టెక్కితే అద్భుతమే.

## స్పోర్ట్స్

### భజ్జీ చేసిన గాయం ఇప్పటికీ మానలేదు!



కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా 2001లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన టెస్టు మ్యాచ్ చిరస్మరణీయం. నిజానికి భారత టెస్టు క్రికెట్‌లో మరిచిపోలేని కీలక ఘట్టానికి ఆవిష్కరణ జరిగిన రోజు (మార్చి 11) ఇదే కావడం విశేషం. అప్పటికే సిరీస్‌లో టీమిండియా 0-1తో వెనుకబడి ఉంది. కోల్‌కతా వేదికగా ఆరంభమైన రెండో టెస్టులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం కనబరిచింది. తొలి రోజు ఆటను 236/3తో ఘనంగా ముగించిన ఆస్ట్రేలియా రెండో రోజు కూడా అదే జోరు కనబరిచింది. కానీ ఆస్ట్రేలియా ఆటలు 72వ ఓవర్ వరకు మాత్రమే సాగింది. 72వ ఓవర్ తర్వాత బౌలింగ్‌కు వచ్చిన హర్భజన్ సింగ్ ఆట స్వరూపాన్నే మార్చేశాడు. వరుస బంతుల్లో పాంటింగ్, గిల్‌క్రిస్ట్, షేన్ వార్న్‌లను ఔట్ చేసి హ్యాట్రిక్ నమోదు చేశాడు.

**భజ్జీ హ్యాట్రిక్..**

అప్పటికీ హర్భజన్ తన కెరీర్ మొదలుపెట్టి కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే కావడం గమనార్హం. అయితే ఇది జరిగి 25 ఏళ్లవుతున్నా ఆ సంఘటనను మాత్రం గిల్‌క్రిస్ట్ ఇప్పటికీ మరిచిపోలేదనిపిస్తుంది. 'ట్రూ కలర్స్' పేరిట గిల్‌క్రిస్ట్ రాసిన పుస్తకంలో ఆనాటి అనుభవాలను పంచుకున్నాడు. 'ఈడెన్ గార్డెన్ వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌కు దాదాపు 90వేల మంది ప్రేక్షకులు వచ్చారు. తొలిరోజు పూర్తి ఆధిపత్యాన్ని కనబరుస్తూ మిచెల్ సాల్ట్, హెడెన్, జస్టిన్ లాంగర్ త్రయం పరుగులు రాబట్టారు. కానీ రెండోరోజు ఆటలో మాత్రం హర్భజన్ సింగ్ మాపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. పాంటింగ్, వార్న్‌లతో పాటు నా వికెట్ తీసి హ్యాట్రిక్ నమోదు చేసిన భజ్జీ (హర్భజన్) మొత్తంగా మా తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్లు పడగొట్టాడు.

**అంపైర్ నిర్ణయంతో షాక్!**

కానీ ఆరోజు నేను ఎల్బీగా ఔటైన విధానం ఇప్పటికీ నా మనసు నుంచి పోవడం లేదు. హర్భజన్ వేసిన తొలి బంతి లెగ్‌స్టంప్ వెలుపల తగిలి నావైపు టర్న్ అయింది. అయితే దానిని నేను ఆన్‌సైడ్‌లోకి తిప్పే ప్రయత్నం చేశాను. కానీ బంతి నా ప్యాడ్‌లకు తాకి పక్కకు వెళ్లింది. నేను ఔట్ కాలేదన్న ధీమాతో ఉన్నప్పటికీ, హర్భజన్ సహా మిగతా భారత ఆటగాళ్లు అప్పీల్ చేయడంతో అంపైర్ ఎస్‌కె బన్సల్ ఔట్ ఇచ్చాడు. కానీ అంపైర్ నిర్ణయం నన్ను ఆశ్చర్యపరిచింది.



# వైష్ణవి చైతన్య కోలీవుడ్ ఎంట్రీ

టాలీవుడ్ సెన్సేషనల్ బ్యూటీ వైష్ణవి చైతన్య తన కెరీర్‌లో మరో బిగ్ స్టెప్ వేసింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ప్రయాణాన్ని మొదలుపెట్టి, 'బేబీ' సినిమాతో ఒక్కసారిగా టాలీవుడ్‌ను ఊపేసిన ఈ భామ, ఇప్పుడు కోలీవుడ్‌లో పాగా వేసేందుకు సిద్ధమైంది. తెలుగులో వరుస అవకాశాలతో దూసుకుపోతున్న వైష్ణవి, ఇప్పుడు ఏకంగా తమిళ స్టార్ హీరో ఆర్య సరసన నటించే బంపర్ ఆఫర్ కొట్టేసింది. తమిళ స్టార్ హీరో ఆర్య కెరీర్‌లో 40వ మైలురాయిగా తెరకెక్కుతున్న 'ఆర్య-40' చిత్రంలో వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా చాన్స్ దక్కించుకుంది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడిస్తూ అందరినీ ఆశ్చర్యపరిచింది. కేవలం ఆఫర్ దక్కించుకోవడమే కాదు, ఆ సినిమా కోసం అప్పుడే కష్టపడటం కూడా మొదలుపెట్టింది. జిమ్‌లో హీరో ఆర్యతో కలిసి వర్కవుట్స్ చేస్తున్న ఫోటోను షేర్ చేస్తూ, "ఆర్య-40 లోడింగ్.. పని జరుగుతోంది" అంటూ క్యాప్షన్ ఇచ్చింది. తెలుగులో ఫుల్ ఫేమ్ రాబట్టుకున్న వైష్ణవి ఇప్పుడు పక్క రాష్ట్రం తమిళనాడులో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతోంది. ఆర్య వంటి మాస్ ఫాలోయింగ్ ఉన్న హీరోతో జోడీ కట్టడం వైష్ణవి కెరీర్‌కు పెద్ద ప్లస్ పాయింట్ అవుతుందని అభిమానులు భావిస్తున్నారు. వైష్ణవి షేర్ చేసిన జిమ్ ఫోటో ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక వాటిని చూసిన నెటిజన్లు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. "తెలుగులో ఎలాగైతే స్టార్‌గా ఎదిగావో, తమిళ ఇండస్ట్రీలో కూడా నెంబర్ వన్ ప్లేస్‌కు చేరుకోవాలి" అంటూ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు మాత్రం ఫన్నీ మీమ్స్ షేర్ చేస్తూ నెట్టింట రచ్చ చేస్తున్నారు. మొత్తానికి వైష్ణవి చైతన్య తన క్రేజ్‌ను కోలీవుడ్ వరకు విస్తరించడం చూస్తుంటే, త్వరలోనే ఆమె సౌత్ ఇండియాలోనే బిజీ హీరోయిన్ అయ్యేలా కనిపిస్తోంది.




# మధుబాల బయోపిక్‌లో అనీత్ పడ్డా!

'సైయారా' చిత్రం బ్లాక్ బస్టర్ విజయంతో బాలీవుడ్‌లో ఒక్కసారిగా క్రేజీ బ్యూటీగా మారిపోయింది అనీత్ పడ్డా. అందం, నటనతో యూత్‌ను సైతం మెస్మరైజ్ చేస్తున్న ఈ అమ్మడు వరుస ఆఫర్లు అందుకున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఓ స్టార్ నటి బయోపిక్‌లో నటించబోతున్నట్లు టాక్. దివంగత నటి మధుబాల బయోపిక్ తెరకెక్కబోతున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. మొన్నటి వరకు ఈ బయోపిక్‌లో కియారా అద్వానీ నటిస్తున్నట్లు వార్తలు రాగా.. ఆమె నటించడం లేదని టీమ్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు ఈ బయోపిక్ క్రేజీ బ్యూటీ అనీత్ పడ్డా దగ్గరకు వెళ్లగా ఆమె ఓకే చెప్పిందట. అంతే కాకుండా.. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే అనీత్ పడ్డా సైన్ కూడా చేసినట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి సమాచారం. దీనికి సంబంధించి ఇతర వివరాలను గోప్యంగా ఉంచినట్లు తెలుస్తుండగా.. చిత్రీకరణ త్వరలో ప్రారంభమవుతుంది. తుది తారాగణాన్ని త్వరలో వెల్లడిస్తామని కూడా సమాచారం.

## సమ్మర్ స్పెషల్‌గా 'దీవాన'

శుభం సినిమాతో సక్సెస్ అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'దీవాన'. బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి రూపొందిస్తుండగా.. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ గీతా ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. సమ్మర్‌లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు అనౌన్స్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక ఫస్ట్ లుక్ నుంచే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం నుంచి ఇటీవల వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన స్టోరీ పోస్టర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఇంటెన్స్ లవ్ స్టోరీగా వస్తున్న 'దీవాన' హర్షిత్ రెడ్డి కెరీర్‌లో మరో గుర్తుండిపోయే సినిమా కానుందని హామీ ఇస్తున్నారు టీమ్. కాగా.. ఈ చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్‌పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు.




# ఆమిర్ ఖాన్ తనయుడితో సాయి పల్లవి రొమాన్స్.. 'ఏక్ దిన్' ట్రైలర్ విడుదల

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం నేడు విడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది






## ఎవరు అడ్డుపడినా చంపేస్తా.. ఆసక్తికరంగా 'వదలా' గ్లింప్స్!

జగపతి బాబు, లయ, హృతిక ప్రధానపాత్రల్లో నటించిన తాజా చిత్రం 'వదలా'. ఆకెళ్ల వి. కృష్ణ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి తమ్మారెడ్డి భరద్వాజ్, కిశోర్ నాయుడు నిర్మాతలుగా వ్యవహరించారు. తాజాగా ఈ మూవీ గ్లింప్స్‌ను విడుదల చేశారు. 'నీ ఫ్యామిలీ నుంచి నేను ఒకరిని తీసేసుకుంటా.. ఎవరు అడ్డుపడినా చంపేస్తా' అంటూ ఓ లేడీ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్లుగా గ్లింప్స్‌లో చూపించారు. మరి ఆ లేడి ఎవరు? ఎవరిని, ఎందుకు బ్లాక్ మెయిల్ చేస్తుంది అనేది తెలియాలంటే సినిమా చూల్సిందే. మొత్తంగా ఒక వ్యక్తి చుట్టూ తిరిగే కథగా ఇది రూపొందినట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com